# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 22, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు






2లో...

## యాదాద్రిలో మొదలైన బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి క్షేత్రంలో మంగళ వారం సాంప్రదాయ బద్ధంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వస్తి వాచనంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 11 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు చేయడంతో పాటు ఆలయాన్ని




**కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులు**

**మొదటి విడతగా సూర్యాపేట జిల్లాలో 329 పాఠశాలలు ఎంపిక**

**పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు**

# లక్ష్యం దిశగా.. అడుగులు





2లో...

నడిగూడెం, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు గాను 2021 బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2022, మార్చి 8న వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎం కెసిఆర్ మన ఊరు - మన బడి పథకాన్ని ప్రారంభించారు. మూడు దశల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు పథకాన్ని అమలు చేస్తున్నారు. మంచి నీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, కిచెన్ షెడ్స్, దెబ్బతిన్న తరగతి గదుల స్థానంలో నూతన తరగతి గదుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్

2లో...



2లో...

# నర్సరీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

కేతేపల్లి జి.పి. నర్సరీని మంగళవారం జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. నర్సరీలో మొక్కలను పరిశీలించి డిమాండ్‌కు అనుగుణంగా నర్సరీలో మొక్కలు పెంచాలని, మొలకెత్తి విత్తనాలు చోట కొత్త మొక్కలు పెంచాలని సూచించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య పెంచాలని, ప్రతి గ్రామ పంచాయతీకి వంద మందికి పైగా ఉపాధి పనులు కల్పించాలని తెలిపారు. మొక్కలు ఎండిపోకుండా ఉదయం సాయంత్రం వాటరింగ్ చేయాలని ఆదేశించారు. మండలంలో అవెన్యూ,

## నేడు గిరిజన బంజారా భవన్.. ప్రారంభోత్సవం




**మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీష్‌రెడ్డి రాక**

**ఏర్పాట్లపై ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సన్నాహక సమావేశం**



2లో...

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టణంలో నిర్మించిన బంజారా భవన్ ప్రారంభోత్సవంనకు నేడు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిలు రానున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎకరం విస్తీర్ణంలో కోటిన్నర రూపాయల నిధులతో బంజారా భవన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగిందన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిర్మించుకున్నటువంటి గిరిజన భవన్‌ను మంత్రుల



2లో...

## శ్రీసంత్‌సేవాలాల్ చూపిన మార్గంలో పయనించాలి

**-శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

శ్రీసంత్‌సేవాలాల్ చూపిన మార్గంలో గిరిజనులు ఆదర్శవంతమైన జీవనం గడపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే

2లో...

## బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటే లక్ష్యం

**అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా**



# లక్ష్యం దిశగా అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

హాల్స్, డిజిటల్ విద్య అమలు, గోడలకు రంగులు వేయడంతో పాటు సీలింగ్ కూడా చేసేందుకు ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేసింది. ఎంపిక చేసిన పాఠశాలల్లో పనుల మంజూరు భాద్యతలు జిల్లా కలెక్టర్‌లకు అప్పగించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ప్రజలను కూడా ఈ పథకం అమలులో భాగస్వామ్యం చేశారు. పూర్వ విద్యార్థులు సైతం పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్నారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో మన ఊరు - మన బడి పనులు కొనసాగుతున్నాయి. మొదటి విడతగా జిల్లాలో 329 పాఠశాలలను ఎంపిక చేసి పనులు ప్రారంభించారు. పనులు చేపట్టేందుకు గాను ప్రభుత్వం రూ. 117.31 కోట్లు నిధులు మంజూరు చేసింది. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కాగా మరికొన్ని పాఠశాలల్లో పనులు వేగంగా జరుగుతున్నాయి. మొదటి విడతగా ఫిబ్రవరి 1 నాటికి పలు పాఠశాలల్లో పనులు పూర్తి కాగా ప్రారంభించారు. మిగిలిన పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఎప్పటికప్పుడు పనుల ప్రగతిని పరిశీలిస్తున్నారు. నెలాఖరు నాటికి పూర్తిగావించాలని సూచిస్తున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టారు. క్రమం తప్పకుండా పనులు జరిగితేనే అనుకున్న సమయంలో పనులు పూర్తి చేసే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో జాప్యం జరగక తప్పదు. ఒక్కొక్కసారి కూలీలు సమయానికి దొరకక జాప్యం జరుగుతుందని పలువురు ఎస్ఎంసి సభ్యులు పేర్కొంటున్నారు. ఎండలు కూడా తీవ్రమవడంతో కూలీలు కూడా ముందుకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో మన ఊరు - మన బడి పథకం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి వరకు ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టారు. దీంతో కొంత మేరకు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. మన ఊరు - మన బడి పథకం కింద సౌకర్యాలు కల్పిస్తుండడంతో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. మూడు దశల్లో మన ఊరు-మన బడి పథకం కింద పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలగనుంది.

# బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటే లక్ష్యం

## అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:

బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు లక్ష్యం మేరకు మిగిలిన వాటికివచ్చే వారం లోగా భూములు గుర్తించాలని, గ్రౌండింగ్ చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనాలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, అధనపు ప్రోగ్రాం అధికారులతో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, సోషల్ ఆడిట్ రికవరీస్, తెలంగాణ క్రీడా ప్రాంగణంలు ఏర్పాటు, తెలంగాణకు హరితహారం, బృహత్ పల్లె ప్రకృతి వనాలపనులు, సి.సి. రోడ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలోన అన్ని గ్రామాంపచాయితీలను యంపిడిఓ, యంపిఓ, ఏపిఓ, ఈసిలు లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, ఇతర ఇజియస్ పనులు పర్యవేక్షణ నిమిత్తం నాలుగు భాగాలుగా కేటాయించుకొని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటలలోపు యంపిడిఓ, యంపిఓ, ఏపిఓ, ఈసీలు గ్రామపంచాయితీను పర్యటించి ఆ గ్రామంలో కూలీలతో సమావేశం నిర్వహించి పనికి వచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఆ గ్రామంలో నర్సరీని సందర్శించి వనసేవకులకు, క్షేత్ర సహాయకులకు మరియు పంచాయితీ కార్యదర్శికి అవసరమైన తగు సూచనలు చేయాలని అన్నారు. జిల్లాలో 844 గ్రామపంచాయితీలో ఈ మస్టర్ జనరేట్ చేసి ఉపాధి హామీపనులు ప్రారంభించాలని, ప్రతి గ్రామపంచాయితీకి 50 మందికి తక్కువ కాకుండా కూలీలు పనికి హాజరయ్యేలా తగు చర్యలు గైకొనాలని ఆదేశించారు. లేబర్ మొబిలైజేషన్‌లో 30 జిపి కన్నా తక్కువ ఉన్న మండలాలు వచ్చే వారంలోపు పురోగతి సాధించాలని లేనిచో శాఖాపరమైన చర్యలు గైనకొనబడునని ఆమె హెచ్చరించారు. లేబర్ మీటింగ్స్ ఏర్పాటు చేసి ఏ పనులు చేయాలి, ఎన్ని గంటలు చేయాలి, ఎన్ని గంటలు పని చేస్తే, ఎంత పని చేస్తే పూర్తీ వేతనం ( రూ. 270) వస్తుంది. ఎన్‌యంయంఎస్ హాజరుపై కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు. మన ఊరు మన బడి ప్రోగ్రాంలో ఇజియస్ కు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీ, ఆవాసాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణంకు భూములు గుర్తించేందుకు యంపిడిఓలు, యంపిఓలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా దాతలున్న ప్రోత్సహించాలని తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాంగణంలకు భూములు లభించిన చోట పనులు వెంటనే వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర సహాయకుల నుండి సోషల్ ఆడిట్‌లో విధించిన జరిమానాలను ఈ వారంలోపు రికవరీ చేయాలన్నారు. వేసని కాలం వస్తున్నందున అన్ని నర్సరీలులో షెడ్‌నెట్ అమర్చాలి. జిల్లాలో అన్ని నర్సరీలలో షెడ్ నెట్ అమర్చాలని తెలిపారు. నర్సరీలో వనసేవకులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్ వసూలు చేసి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలన వసూలు చేసిన టాక్స్ లైబ్రరీ సెస్ 8శాతం జమ చేయాలన్నారు. ప్రతి మండలములో మిగిలిన ఆధార్ సీడింగ్, ఆధార్ అథెంటికేషన్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్‌కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ

## -ఎస్పీ డాక్టర్ వినీత్.జి

పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన పిట్టతోగు గ్రామంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా సరైన రోడ్డు మార్గం లేని గ్రామానికి ద్విచక్రవాహనంపై సుమారు 4 కిలోమీటర్ల ప్రయాణం చేసి ఆదివాసీ గిరిజనులకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న గిరిజన కుటుంబలకు దోమతెరలు, బట్టలు, పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి నూతనంగా ఏర్పాటు చేసన క్రీడా మైదానంలో స్థానిక యువకులతో కలిసి ఎస్పీ సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజ గ్రామాల అబివృద్ధికి పోలీసు శాఖ ఎప్పుడు ముందు ఉంటుంది అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులకు స్టడీ లాంప్స్ పుస్తకాలు అందించారు. త్రాగడానికి కనీసం మంచినీటి సౌకర్యం లేని గ్రామాలలో బోర్లు వేయించి సోలార్ విద్యుత్‌తో మంచి నీటి సరఫరా చేయడం జరిగిందని, మరికొన్ని చోట్ల సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలకు రోడ్డు నిర్మించడం, వర్షాకాలంలో సీజల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ వైద్యుల సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారని అన్నారు. ప్రజా జీవనానికి దూరంగా ఉంటూ అడవుల్లో జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి వారితో మమేకమై వారి సమస్యలు తీర్చేందుకు పోలీసు శాఖ ఎప్పుడూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఆదివాసీలు అడవికే పరిమితం కాకుండా వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం వలన వారికి మెరుగైన జీవితం అందించిన వాళ్ళం అవుతామని అన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులకు అనారోగ్యం బారి పడకుండా వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కనీసం విద్యుత్ సౌకర్యం లేని పిట్టతోగు వలస ఆదివాసీ గిరిజన గ్రామంలో రాత్రిపూట సంచారం కష్టంగా ఉన్న నేపథ్యంలో సోలార్ విద్యుత్ సహాయంతో గ్రామం మొత్తం విద్యుత్ వెలుగులు ఉండేందుకు సోలార్ వీది దీపాలను అందజేశాం అన్నారు. ప్రపంచం మొత్తం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఆదివాసీ గూడలో కనీస అవసరాలు లేకుండా, వారి జీవితం అడవిలోనే తెల్లారిపోతుందని అలా జరగకుండా ఉండాలంటే సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉంటూ స్థానిక ప్రభుత్వాలకు, అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. గిరిజన ఆదివాసీ శాంతి భద్రతకు సహకరిస్తూ పోలీసు శాఖ అందిస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా సంఘ విద్రోహశక్తులకు సహకరించకుండా దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయిమనోహర్, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, స్థానిక ఏడూళ్ళబయ్యారం సీఐ బి.రాజగోపాల్, ఎస్ఐ పటాన్, నాగుల్‌మీరా ఖాన్, సీఆర్పిఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రిలో మొదలైన బ్రహ్మోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అందంగా అలంకరించారు. పాల్గొన శుద్ధ ఏకాదశి శుక్రవారం వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం నిత్య ఆరాధనల అనంతరం శ్రీ విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షా బంధన కార్యక్రమాలు జరిగాయి. శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా యజ్ఞాచార్యులు ఆధ్వర్యంలో ప్రధానార్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఇతర అర్చక బృందం, పారాయనీకులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈఓ గీత, డీఈఓ దోర్బల భాస్కరశర్మ, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ విశ్వక్సేన ఆరాధన, స్వస్తి వాచనం, రక్షాబంధనం ప్రత్యేకతలను ప్రధాన అర్యకులు వివరించారు. సాయంకాలం నిత్యారాధనల అనంతరం స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా మృత్యంగ్రహణం, అంకురారోపణ కార్యక్రమాలు జరిగాయి.

# నర్సరీని అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటేందుకు ప్రదేశాలు గుర్తించి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు పెరుమాళ్ళ శేఖర్, ఎంపిడిఓ రమేష్, దీన్‌దయాల్, ఏపిఓ, సురేందర్,ఇన్చార్జ్ ఎంపిఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు గిరిజన బంజారా భవన్ ప్రారంబోత్సవం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేతులమీదుగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. గిరిజన సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆటపాట కార్యక్రమాలు ఉండాలన్నారు. తెలంగాణలో మొదటిసారిగా గిరిజన సాంప్రదాయాలకు ప్రతీకగా నెలకొనబోతున్నదని అందరు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసంత్‌సేవాలాల్ చూపిన మార్గంలో పయణించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**



నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి సంత్‌సేవాలాల్ 284వ జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో ర్యాలీగా వచ్చిన నాయకులు గిరిజన సంప్రదాయ తలపాగాలు చుట్టి క్యాంపులోని బంజారా భవన్ వద్ద భోగ్‌బండార్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు సముచిత స్థానం ఇస్తుందని, శ్రీ సంత్‌సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు 6శాతం ఉన్న రిజర్వేషన్ 10శాతానికి పెంచిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఆర్డీఓ బి.చెన్నయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, భగవాన్‌నాయక్, నందినిరవితేజ, బాలాజీనాయక్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మండలపార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంఇఓ బాలాజీనాయక్, చిట్టిబాబునాయక్, సర్పంచులు భాణావత్ లలితాసక్రునాయక్, శంకర్‌నాయక్, వినోద్, మాలోతు దశరథనాయక్, భీమాల్లనాయక్, తిరుపతినాయక్, భాషానాయక్, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గిరిజన నాయకులు, ఉపాధ్యాయులు,మహిళలు, బిఅర్ఎస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేపాల లక్ష్మీనర్సింహస్వామి దర్శించుకున్న ఆర్డీవో కిషోర్‌కుమార్

**మునగాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రేపాల గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం మంగళవారం స్వామి వారిని కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్ దర్శించుకున్నారు. దేవాలయ చైర్మన్ పొనుగోటి రంగా, గ్రామ పెద్దలతో ఆయన మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. మార్చి 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగా తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులను అలరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాధారెడ్డి, ఈవో తుమ్మల వెంకటచలపతి, కార్యదర్శి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ రమణ వీరారెడ్డి, మొగలిచర్ల సత్యనారాయణ, కుంటిగొర్ల కృష్ణమూర్తి, గవిని పెద్ద లక్ష్మీ నర్సింహం, పందిరి పుల్లారెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి, బెజవాడ సీతారాములు, సారిక పెద్ద చిన్న రామయ్య, బిఆర్ఎస్ నాయకులు పాముల రాఘవేందర్, గడ్డం గోవర్ధన్‌రెడ్డి, భక్తులు నర్సయ్య, గండు హనుమంతు, తోకల సైదులు, దేవారావు, చింటు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీ సైకో ప్రవర్తనతో టిడిపి నాయకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నల్లగొండ పార్లమెంటరీ అధ్యక్షుడు నెల్లూరి దుర్గాప్రసాద్ విమర్శించారు. గన్నవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంపై వైసిపి నాయకులు దాటి చేయడం, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్‌రోడ్డులోని ప్రధాన రహదారిపై టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతూ ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నంబూరు సూర్యం, తొండపు సతీష్, ముత్తినేని సైదేశ్వర్‌రావు, మండవ వెంకటేశ్వరరావు, ఉన్నం



హనుమంతరావు, సాతులూరు గురవయ్య, కొల్లు సత్యనారాయణ, జనపనేని కృష్ణారావు, వేమూరి సురేష్, రామ్మోహన్‌రావు, ఏటుకూరు సురేష్, శోభన్‌బాబు, ఈవిఆర్, బోస్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గుంటి రఘునాధ స్వామి ఆలయాన్ని సందర్శించిన స్వామి రాధా మనోహర్

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

హిందూ ధర్మ పరిరక్షణ కోసం, సనాతన హైందవ ధర్మం కోసం భారతదేశమంతా పర్యటిస్తూ హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తూ మార్గమధ్యంలోని స్థానిక గుంటి రఘునాధస్వామి ఆలయాన్ని స్వామి రాధా మనోహర్ మంగళవారం సందర్శించారు. ఆలయ అర్చకులు రాఘవాచార్య, చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ఎస్‌రావు, విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి యాదా సురేష్‌లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికులు దేశంలో హిందువులు ఉన్నప్పటికీ హిందువులలో అనైక్యతతో మత మార్పిడిలు జరుగు తున్నాయని, అలాంటి వాటిని హిందువులందరూ ముక్తకంఠంతో ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ సూర్యాపేట



సంయోజక్ యాదా నవీన్, విహెచ్‌పిఎస్, ఆర్ఎస్ఎస్ నాయకులు, పలు ధార్మిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ రంగయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు శేషవస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమకారుడు, నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను నియోజకవర్గ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కన్మంతరెడ్డి యువసేన నాయకులు రావి రవి, దున్నా ప్రవీణ్‌కుమార్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 72 ప్రముఖ ప్రైవేట్ కంపెనీలతో 9 వేలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి రూ. 15 వేల నుండి లక్ష రూపాయల వరకు వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ నెల 25న స్థానిక పెరిక భవన్‌లో నిర్వహించే మెగా జాబ్‌మేళాకు 7వ తరగతి నుండి డిగ్రీ, పిజి, బిటెక్, ఎంబిఎ, ఎంసిఎల వంటి అర్హతలు ఉన్న విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఇంటర్నల్ మార్కుల పరిశీలన

**నడిగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

10వ తరగతి ఇంటర్నల్ మార్కులను టీమ్ సభ్యులు మంగళవారం పరిశీలించారు. స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో టీమ్ లీడర్ డాక్టర్ శరత్‌బాబు ఆధ్వర్యంలో సభ్యులు ఇంటర్నల్ మార్కులను తనిఖీ చేశారు. విద్యార్థులు రాసిన ప్రాజెక్టు, ఫెయిర్ నోట్స్‌లను ఒక్కొక్కటిగా పరిశీలించారు. ఫార్మేటివ్ అసిస్‌మెంట్‌లో వచ్చిన మార్కులను చూశారు. ఈ సందర్భంగా సబ్జెక్టు టీచర్లకు పలు సూచనలిచ్చారు. మార్కులకు సంబంధించిన జాబితాలను ఆయా పాఠశాలల నుండి తీసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, శోభన్‌బాబు, కనకమ్మ, సులోచన, ఉపాధ్యాయులు ఎస్‌కె మిరాజుద్దీన్, సిహెచ్. శౌరి, సంపత్, వైస్ ప్రిన్సిపాల్స్ రవికృష్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# సాయి మందిరానికి రూ. 50 వేలు విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం అందజేశారు. హైద్రాబాద్ - రంగారెడ్డి జిల్లాకు చెందిన సారగండ్ల మోహన్ విజయలక్ష్మిల కుమార్తె ఆహ్నిక రూ. 50 వేలు విరాళంగా మంగళవారం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు తెలిపారు. దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, గోపతి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తృణ ధాన్యాలతో ఇండియా పటం తయారు చేసిన చిన్నారి

**నడిగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



తృణ ధాన్యాలతో భారతదేశ పటం తయారు చేసి ఆకట్టుకుంది స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో యు కెజి చదువుతున్న చిన్నారి బిన్సీ. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ విధమైన ప్రయోగాలు దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన అన్నారు. ప్రతిభను ప్రదర్శించిన చిన్నారిని అభినందించారు. తృణ ధాన్యాలతో తయారు చేసిన పటాన్ని విద్యార్థులందరూ ఆసక్తిగా తిలకించి బిన్సీని అభినందించారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం హర్షం

**నడిగూడెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులుగా రావెళ్ల సీతారామయ్య ఎన్నిక పట్ల విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు హర్షం ప్రకటించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి. ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోశాధికారి ఎండి హమీద్‌ఖాన్, మండల శాఖ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, లక్ష్మీనర్సయ్య, నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, అంజయ్య, ఇబ్రహీం, బాలాజి, రాంపల్లి వెంకటేశ్వర్లు, తూము వెంకటేశ్వరరావు తదితరులు హర్షం ప్రకటించారు. విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సీతారామయ్య హామీ ఇచ్చారు.

# గణపవరంలో ప్రజా గోస - బిజెపి భరోసా

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంగళవారం 233, 234, 235 బూత్‌ల శక్తి కేంద్ర ఇంచార్జి మేకల నాగరాజు అధ్యక్షతన ప్రజా గోస - బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి దురాక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు జాబిశెట్టి బంగారయ్య, ఆత్మూరి నాగేశ్వరరావు, కత్తి హరి, కన్వీనర్ కనగాల నారాయణ, మండల నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉచిత పశు వైద్య శిబిరాలు

**మునగాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఈ నెల 22 ను ండి 28వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ఇంచార్జి పశు వైద్యాధికారి రవికుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేస్తున్నట్లు తెలిపారు. మూడు టీమ్‌లతో మండల వ్యాప్తంగా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, పశుపెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాటం సత్తయ్య సోమవారం మృతి చెందాడు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. భాదిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కాటం సత్తయ్యయాదవ్, ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, అంశాల సత్యనారాయణ, గోలి నరేష్, రూపని ఎల్లయ్య, రూపని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెందిన బండమీది బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌కుమార్‌రెడ్డి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 10 వేల నగదును ఆ ట్రస్టు సభ్యులు మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, ట్రస్టు సభ్యులు మర్రి రమేష్, అంతటి వెంకన్న, వేముల లింగయ్య, పాకాల బాలరాజు, రూపని ఎల్లయ్య, కోనేటి నర్సింహ, ఈదుల యాదయ్య, బండమీది నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అన్ని వర్గాలకు భరోసా

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు భరోసా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం వర్షిత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్, శక్తి కేంద్రం ఇంచార్జి మైళ్ల నర్సింహలు పేర్కొన్నారు. మంగళవారం ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు వారు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. గ్రామాభివృద్ధికి వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు గుంటోజు నాగాచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్దుడు, బూత్ అధ్యక్షుడు తెల్సూరి నర్సింహ, మోర ధనుంజయ, మర్రి వెంకట్‌రెడ్డి, నాయకులు ఏదుల్ల శ్రీనివాస్‌రెడ్డి, పున్న విష్ణు, నూతి విశ్వేతేజ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయాలి

*చిట్యాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు ఇండ్ల స్థలాలు, ఇళ్ల స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించడానికి కూడా పేదల నుండి ధరఖాస్తులు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం సిపిఎం మండల కమిటీల సంయుక్త సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చిట్యాల పట్టణంతో పాటు మండలంలోని గుండ్రాంపల్లిలో నిర్మాణ పనులు పూర్తి చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం పేద ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఎన్నో రోజులుగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడం, వట్టిమర్తి గ్రామంలో అర్ధాంతరంగా పనులు నిలిచిపోవడం



విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థలాలు ఉన్న వారికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందించి నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం సహకరించాలన్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటుగా నేరడ, చిన్నకాపర్తి, ఉరుమడ్ల, తాళ్లవెల్లంల గ్రామాల్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూములను పేదలకు ఇళ్ల స్థలాల కొరకు పంపిణీ చేయాలని కోరారు. లేని పక్షంలో రాజకీయాల కతీతంగా పేదలను సమీకరించి సిపిఎం ఆధ ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలను రూపొందించ నున్నట్లు తెలిపారు. శీలా రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల పార్టీ నాయకులు నారబోయిన శ్రీనివాస్‌లు, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, నెల్లికంటి నర్సింహ, కల్లూరి కుమారస్వామి, లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, జోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

*చండూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చామలపల్లి, బంగారిగడ్డ, గట్టుప్పల్, చండూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివిల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని వందల ప్రభుత్వ పాఠశాలలను మరమ్మత్తులు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అదే మా కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు,




ఉపాధ్యాయులు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, కంచర్ల రామకృష్ణ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, వీరమళ్ల కార్తీక్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించాలని ధర్నా

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

ఇల్లు కట్టుకోవడానికి ప్లాట్లు కొనుక్కుంటే మున్సిపాలిటీ మురుగునీరు ప్లాట్లలో చేరి మురుగు కూపంగా మారిందని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి తమ ప్లాట్లలో నిలిచి ఉన్న మురుగు నీటిని తొలగించాలని పట్టణంలోని పద్మనగర్ కాలనీకి చెందిన ప్లాట్ల యజమానులు గ్రీవెన్స్‌లో వినతిపత్రాన్ని సమర్పించి అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాట్ల యజమానులు మాట్లాడుతూ పద్మనగర్ కాలనీలో సరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి లేకపోవడంతో ఇళ్లలోని మురుగు నీరు తమ ప్లాట్లలో నిలిచి మురికి కూపంగా మారుతుందన్నారు. దీంతో తాము ఇల్లు కట్టుకోవాలంటే ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ విషయమై మున్సిపల్ కమీషనర్, వార్డు కౌన్సిలర్‌కు ఫిర్యాధు చేసినప్పటికీ స్పందన



లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించి తమకు వెంటనే న్యాయం చేయాలని కోరారు. మురుగు నీరు ప్లాట్లలోకి రాకుండా మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని లేని యెడల ప్లాట్ల యజమానులందరం కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేపూరి శ్రీనివాసులు, కర్నాటి చంద్రకళ, మిర్యాల గణేష్, మహ్మద్‌బిన్, కృష్ణవేణి, లక్ష్మి, నగేష్, శంకర్, రాజు, యాదగిరి, సత్యం, లింగయ్య, లక్ష్మీప్రసన్న, సత్తయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

*కనగల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల శ్రీ పార్వతి బంది రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విద్యామందిర్ విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కవి, విమర్శకులు డాక్టర్ బెల్లి యాదయ్య తన ప్రసంగం ద్వారా ఎంతో మంది సభికులను అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యూత్ కమిటీ సభ్యులు, స్కూల్ కరస్పాండెంట్ బల్గూరు వెంకన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 44వ వార్డు మాన్యం చలకలో గులాం సంధాని రహిమాన ఇంట్లో మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. నిరాశ్రయులైన భాదిత కుటుంబాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహాయం కింద రూ. 75 వేలు నగదును అందజేశారు. భాదిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.



## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలి

*శాలిగౌరారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేందుకు సంసిద్ధత కావాలని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్, లయన్స్ క్లబ్ పాస్ట్ చైర్‌పర్సన్ గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వల్లాల మోడల్ స్కూల్, శాలిగౌరారంలోని కెజిబివిలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అమరేందర్‌రెడ్డి అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. తమ సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ తామే పరీక్షలు బాగా రాస్తామని నమ్మకంతో ముందుకు వెళ్లాలన్నారు. పరీక్షలంటే భయపడకుండా ఆత్మస్థైర్యంతో అన్ని ప్రశ్నలకు సమాధానం రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, ప్రతినిధులు మారం వేణుగోపాల్‌రెడ్డి, గుండ్ల రామ్మూర్తి, వావిలాల రామలింగయ్యశర్మ, ప్రిన్సిపాల్ రాగిణి, కెజిబివి ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ నాగరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం విస్మరించి మహిళా చట్టాలను నిర్వీర్యం చేస్తూ మహిళలు స్వేచ్ఛగా బయట తిరగలేని పరిస్థితి ఉందన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం పరిపాలన సాగిస్తున్న కేంద్రం మహిళలపై అత్యాచారాలు చేసినటువంటి నిందితులను కాపాడుతున్నారన్నారు. మహిళల సమస్యలపై గళమెత్తి పోరాడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల హక్కు అన్నారు. జి. రమ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దుర్గమ్మ, షమీం, మాదగోని సత్తెమ్మ, కలమ్మ, రజితవల్లి, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుతో పాటే ఎంక్వైయిరీ

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపిక కోసం ఎంక్వయిరీ కమిటీని వెంటనే ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వి రమణాచారి తెలిపారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ వరకు అర్హులైన లబ్దిదారుల నుండి పట్టణంలో ఏర్పాటు చేసిన 12 కేంద్రాల్లో ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మున్సిపల్, రెవిన్యూ శాఖలు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తుందని మున్సిపల్ శాఖ నుండి వార్డు ఆఫీసర్లు, ఆర్‌పిలు, రెవిన్యూ శాఖ నుండి డిప్యూటీ తహసీల్దార్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అర్హత గల లబ్దిదారులు సూచించిన గడువులోగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసిన వెంటనే రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

## అమ్మ భాషను అందరూ ఆదరించాలి

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



పరభాష మోజులో పడి మాతృభాషను మరువరాదని, అమ్మభాష తెలుగును అందరూ ఆదరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండారు నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేట తెలుగు భాషను ఎన్నటికీ మరువరాదని, మాతృభాషే మనకు ప్రధానమన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో మాతృబాష మనుగడ ప్రశ్నార్ధకమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను అతిథులు, విద్యార్థులు తిలకించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, కవులు, రచయితలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పక్కాగా వస్తాయని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని ఆర్జాలబావిలో 13, 14, 15, 16, 17 వార్డులలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేసు ్తన్నారన్నారు. దీనిలో భాగంగా డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణ ప్రక్రియ పూర్తి చేశారన్నారు. ఇల్లు లేని నిరుపేలందరికీ ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత ్వ లక్ష్యమన్నారు. ధరఖాస్తులను ఈ నెల 26వ తేదీ వరకు స్వీకరిస్తామని తెలిపారు. ధరఖాస్తుదారులు ధరఖాస్తులు సమర్పించే సమయంలో ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి, నాయకులు దోనాల నాగార్జునరెడ్డి, మెండు చంద్రశేఖర్‌రెడ్డి, గోపు జలంధర్‌రెడ్డి, అన్వర్, ఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

పట్ట ణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. సుమారు 700 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు కారంశెట్టి వెంకటరమణ, సుగుణ, గుండు అప్పారావు, వంగవీటి నాగరాజు, ఆలయ కమిటీ స భ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు, రామారావు, ఓవి తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ

*చిట్యాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2015-16 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, సే ్కళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చాలా మంది ఇలాంటి చేయూతను అందించినందుకు వాళ్లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు జోగు శ్రీకాంత్, రుద్రవరం వంశీ, పాల నవీన్, తొర్పునూరి సాయి, దండు చంద్రశేఖర్, ఎస్‌ఎంసి సభ్యురాలు మేడి రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బస్ సర్వీస్‌లను పునరుద్ధరించాలని ఆర్‌ఎంకు వినతి

*కనగల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో కూలీలు, ప్రజలు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆర్టీసి అధికారులు బస్సు సౌకర్యాలను కల్పించాలని కోరుతూ వీరెల్లి చంద్రశేఖర్, శ్యాంసుందర్, సుజాత, అశోక్, శేఖర్‌లు మంగళవారం ఆర్‌ఎంకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని రేగట్టె, శాబ్దుల్లాపురం, పగిడిమర్రి, దోరేపల్లి గ్రామాలకు గతంలో నడిపిన బస్ సర్వీస్‌లను ఇటీవల రద్దు చేయడంతో ప్రయాణీకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు, ప్రయాణీకుల సౌకర్యార్థం గతంలో నడిపిన బస్ సర్వీస్‌లను పునరుద్ధరించాలని లేని పక్షంలో విద్యార్థులు, ప్రయాణీకులను సమీకరించి ఉద్యమాలు చేపడతామన్నారు.

## సత్తా చాటిన క్రీడాకారిణులు

*అనంతగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన ఏలుగూరి శ్రీలక్ష్మి, గాదె సంజనలు మహిళా కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి తమ సత్తా చాటారు. వ ం ద. ్య ్ర వ్ దే శ్ రాష్ట్రంలోని పన్నా జిల్లాలో చత్రశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి రామయ్య ఢిఫెన్స్ అకాడమీ నుండి ఐదుగురు, కరీంనగర్ ద్రోణాచార్య ఢిఫెన్స్ అకాడమీ నుండి ఇద్దరిని పంపించారు. ఈ అకాడమీల నుండి పాల్గొన్నటువంటి మహిళా జట్టు మొదటి బహుమతి కైవసం చేసుకున్నట్లు అకాడమీ డైరెక్టర్లు లెంకల మహిపాల్‌రెడ్డి, గాదె వేణుగోపాల్‌లు తెలిపారు. ఈ జట్టులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఇరువురిని త్రివేణి డిగ్రీ కళాశాలలో శ్రీలక్ష్మిని, వైష్ణవి స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సంజనను కళాశాల, పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. మధ్యప్రదేశ్‌కు వెళ్లేందుకు ఆర్థ ికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న క్రీడాకారిణిలు ఏప్రిల్ 6వ తేదీన నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు మరింత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనున్నారు. దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

# అర్హులైన ప్రతి గీత కార్మికునికి సభ్యత్వం ఇవ్వాలి

**మడ్డి అంజిబాబు**

*ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటిచెట్లు ఎక్కుతున్న దాదాపు 200 మంది గీత కార్మికులకు కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ పి. కుమారస్వామి తాటి టాకింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ మాట్లాడుతూ తాటిచెట్లు ఎక్కుతున్న గీత కార్మికులందరికీ సభ్యత్వం గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, గుర్తింపు కార్డు ద్వారానే ప్రభుత్వం గీత కార్మికులకు తన సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అన్నారు. 50 సంవత్సరాల నిండిన ప్రతిగీత కార్మికునికి వృద్ధాప్య పెన్షన్ వస్తుందని అన్నారు. ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడిగాయపడిన మృతి చెందిన సభ్యత్వాలు ఉంటేనే సంక్షేమ పథకాలు అన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ



కుమారస్వామి మాట్లాడుతూ గీత వృత్తి చాలా ప్రమాదకరమైనదని గీత కార్మికులు చాలా జాగ్రత్తతో తాటిచెట్లు ఎక్కాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జమిందార్ నజీర్, నర్సద, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు నోముల వెంకన్న, గ్రామసొసైటీ అధ్యక్షులు బుడిగ లింగయ్య, కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

*తుంగతుర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి దండోల్ తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధపు హామీలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు రాబోతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో, మంత్రితోని అంగు, ఆర్భాటాలతో వంద పడకల ఆసుపత్రి మంజూరైనట్లు ప్రకటించుకోవడం శోచనీయమన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం బహుజన సమాజ్ పార్టీ జెండా పట్టుకుని ముందడుగు వేసి బహుజన రాజ్యాదికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య, బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు, గానుగు బండ గ్రామ బహుజన నాయకులు ఎర్ర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జూకంటి అనిల్

*ఆలేరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలను నియామకం చేశామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా గొట్టిపర్తి భాస్కర్, జిల్లా కార్యదర్శిగా కల్లెం సంపత్‌గౌడ్‌లు నియామకమైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జూకంటి అనిల్, దుడుక రామకృష్ణలు మాట్లాడుతూ తమ సంఘం అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పనిచేస్తామని వెల్లడించారు. తమపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల భాధ్యతలు అప్పగించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, తెజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవార్ బాస్కర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్యకి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట కవిత కృతజ్ఞతలు తెలిపారు. తమ నియామకానికి మద్దతు పలికిన డియూడబ్ల్యూజే హెచ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా కుటుంబ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*నూతనకల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బొజ్జ లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్‌రెడ్డి తన సతీమణి సావిత్రమ్మ జ్ఞాపకార్థం 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి భత్తుల నాగమల్లు సీనియర్ నాయకులు, పంతా వెంకన్న, బత్తుల వెంకట నర్సు, కూసు వెంకన్న, పెద్దింటి మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలతో ధీటుగా తండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

*మద్దిరాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

గ్రామాలతో ధీటుగా తండాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ ఎస్ఎ రజాక్ అన్నారు. మండలంలోని చౌళ్ల తండా గ్రామ పంచాయితీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరు యఅని 5 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లవుడియా వెంకన్ననాయక్, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, ఉపసర్పంచ్ బాణోత్ లింగయ్యనాయక్, గ్రామశాఖ అధ్యక్షులు బాణోత్ ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి

**ఎంపీపీ ఎం. ఆశా**

*మోతె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఎం. ఆశా, జెడ్‌పీటీసీ పి. పుల్లారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై సర్పంచులు, కార్యదర్శులతో, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి రాకుండా గ్రామాల్లో అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. సమస్య వచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ పాండు, ఎంపీడీఓ వెంకటాచారి, హరిసింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ మహామేళను సద్వినియోగం చేసుకోవాలి

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



పోస్టల్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఈ నెల 20 నుండి 25 వరకు గ్రామాల్లో నిర్వహించే పీఎల్ఐ మహా మేళను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చలిగంటి కవి శ్రీలేఖ కోరారు. మంగళవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో పోస్టల్ మహామేళలో భాగంగా క్యాంపెయిన్ నిర్వహించి మాట్లాడారు. పోస్టల్ శాఖలో ఉండే పొదుపు పథకాల్లో అధిక వడ్డీ రేటు లభిస్తుందని తెలిపారు. ఈ పథకాల్లో ఆర్డీ, ఎస్బీ, ఎస్ఎస్ఏ, టీడీ, ఆర్పీఎల్ఐ పథకాలు పేదలకు ఎంతో మేలైన పథకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీపీఎం పుల్లయ్య, గ్రామస్తులు కేసరి శోభ రంగారెడ్డి, మామిడి నాగమణి, మజ్జికపు నర్సిరెడ్డి, మామిడి బిక్షం, గుండు కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాగునీటి సమస్య సమీక్ష సమావేశానికి ప్రజా ప్రతినిధులు డుమ్మా

**ముగ్గురు సర్పంచ్లు, ఒక ఎంపీటీసీ**



*ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

వేసవి త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకుగాను సంబంధింత శాఖలతో సమావేశం నిర్వహించేందుకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో హాజరు కావాల్సిన ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. 30 గ్రామ పంచాయితీలు 15 మంది ఎంపీటీసీలకు గాను ఎంపీపీమర్ల స్వర్ణలత చంద్రారెడ్డితో పాటు ఒక్క కోటపాడు ఎంపీటీసీ మాత్రమే హాజరయ్యారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతినిదులు ప్రభుత్వ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాప్రతినిదులే హాజరు కాకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఈఈ మిషన్ భగీరథ పాపారావు, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ వెంకటేశ్వర్లు, డీఈ ఇంట్రా పండు నాయక్ పాల్గొన్నారు.

## యాదగిరి బ్రహ్మోత్సవాల నిమిత్తం శ్రీస్వామిఅమ్మవార్లకు చీరసారెలు, పంచెలు పంపిణీ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సిరికి పుట్టింటివారైన పద్మశాలీలు బ్రహ్మోత్స వ కళ్యాణంలో భాగంగా సమర్పించే పట్టు వస్త్రాలను గత నెల రోజులుగా ఎంతో నిష్టగా ఉండి మగ్గాలపై రెండు పట్టు చీరలు, రెండు పట్టు పంచాలు, ఒక చెల్లాను నేసి మంగళవారం బ్రహ్మోత్స వాల అంకురార్పణ రోజు సమర్పించారు. పోచంపల్లి మార్కండేయ స్వామి దేవాలయం తరపున కళ్యాణంలో ముత్యాల తలంబ్రాలను దేవాలయంలో ప్రత్యేక పూజలు ఇరవ్వఇంచి నగరపు వీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి యాదగిరిగుట్ట దేవాలయంలోని ఈవో గీతారెడ్డికి పట్టు వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు. ఉపాధ్యక్షులు అంకం



మురళి, భోగ నరసింహ, ప్రధాన కార్యదర్శి భారతరత్నం, డైరెక్టర్లు గంజి అంజయ్య, వనం మల్లేష్, కర్నాట అంజమ్మ, పాండు మున్సిపాల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, భోగ భానుమతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, కోశాధికారి మంగళపల్లి రమేష్, ధర్మకర్తలు పాలాడీయాదగిరి, కర్నాటి భార్గవి, పట్నం పారిజాతం, ఎలగందుల రాజ్యలక్ష్మి, గోలి యాదగిరి, భువనగిరి యాదగిరి టై అండ్ డై తడక రమేష్, కార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షులు దోరణాలు శేషగిరి, సిల్క్ యార్న్ అధ్యక్షులు గుండు పరమేష్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, ఏకేఎల్‌బి వర్తక అధ్యక్షుడు సీతలక్ష్మణ్, కస్తూరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు సూర్యపల్లి రాము, యువజన సంఘాల నాయకులు, భజన మండలి నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని దింపడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు

**- బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్**

ఆత్మకూరు(ఎం)ప్రభాతవార్త:

ఆత్మకూరు మండలం ఖప్రాయపల్లి గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ పిక్క పరుషరాములు అధ్యక్షతన జరిగిన ప్రజాగోస బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. ఏండ్ల తరబడి టీఆర్ఎస్ ప్రభుత్వం మూలంగా నిర్లక్ష్యానికి గురై, పూరి కాకుండ ఉన్న బూనదిగాని కాల్వను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులను, నిరుద్యోగులను, విద్యార్థులను, వెనుకబడి తరగుతులను, దళితులను, గిరిజనులను, అన్ని




వర్గాల ప్రజలను వంచించి కేసీఆర్ ప్రభుత్వాన్ని దింపడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో కాషాయ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, రిటైర్డ ఎసిపి బొట్టు కృషణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి గౌడ్, కళ్ళెం రవీందర్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమార స్వామి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సోలిపురం నర్సింహరెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు బండి ఉప్పలయ్య గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు పోన్నగాని రవీందర్ గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, బూత్ అధ్యక్షులు గదగాని కృష్ణమూర్తి, బబ్బూరి వీరస్వామి, కడగంటి కిరణ్, నూనెముంతల భానుప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ముగింపు సందర్భంగా పీహెచ్సీ సిబ్బందిని సర్పంచ్ పడాల వనతి శ్రీనివాస్ మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయికిరణ్, పిహెచ్ఎన్ బిస్మిల్లాబి, ఎంపీహెచ్ జానీ పాషా, టెక్నీషియన్ భవాని, డీఈవో బానోతు ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబర్ యాదిరెడ్డి, ఏఎన్ఎం సుహాసిని, అంగన్వాడీ టీచర్ పుట్ట సునీత, విబికె మమత, ఆశా వర్కర్లు కోట వరలక్ష్మి, కోట వరమ్మ, పలుగుల విమల, పలుగుల హంస వేణి, గుంటి కమలమ్మ, పిడుగు కవిత తదితరులు పాల్గొన్నారు.

## అడపడచు వివాహనికి ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



పట్టంలోని మల్లెపల్లికి చెందిన దొంతరబోయిన గణేష్ నాగమణి కూతురు వివాహనికి భువనగరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపూరి కవిత, నారి మల్లేశం, ఈతాప నర్సింహ, బుంగమట్ల యాదలక్ష్మి, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**-కనుగంటి శ్రీనివాస్‌రెడ్డి**

గుండాల ప్రభాతవార్త:

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కనుగంటి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని సుద్దాల, బ్రహ్మణపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాగోస, బిజెపి భరోసా కార్యక్రమం యామగాని బాలయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కేంద్రం నుండి గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను కేసీఆర్ తానే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడు కానీ రూ.1 ఇవ్వకుండా సర్పంచులను అప్పులపాలు చేసిండు. ఇకనైనా కేసీఆర్ బారినుండి మన రాష్ట్రాఇ్న ఓటు ద్వారా కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరాఠీ బీరప్ప, బూత్ అధ్యక్షులు మందుల పాపయ్య, ముత్యం సుధాకర్, ముత్యం సోమయ్య, మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు, గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## నిధులపై ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలి

**-మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి**

గుండాల ప్రభాతవార్త:



ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులపై విధించిన ఫ్రిజింగ్‌ను తొలగించి, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులపై ఫ్రీజింగ్ విధించడంతో ప్రతి రోజు రాత్రినక, పగలనక వెట్టిచాకిరీ చేస్తూ, అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లుగా నిరుపేదలే ఎక్కువగా పనిచేస్తున్నారని, వీరికి గత మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని అన్నారు. ప్రతినెల మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలకు సంబంధించిన బిల్లులు చేస్తూ, చెక్కులు విత్‌డ్రా చేసేందుకు ట్రెజరీ కార్యాలయాలకు పంపిస్తున్న, ట్రేజరీ కార్యాలయం అధికారులు మాత్రం నిధుల విడుదలపై ప్రభుత్వం ఫ్రిజింగ్ విధించింది, తాము చెక్కులు విత్‌డ్రాకు అనుమతి ఇవ్వబోమని చెప్పడంతో, నెలలు గడచిన కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆవేద వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చంద్రగిరి రాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**-పీసీసీ సభ్యులు అండెం సంజీవ్‌రెడ్డి**

గూండాల, ప్రభాతవార్త :

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండలంలోని మరిపడగ గ్రామానికి చెందిన చంద్రగిరి రాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని పీసీసీ సభ్యులు అండెం సంజీవ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన గుండెపోటుతో చనిపోయిన చంద్రగిరి రాజు మృతదేహంపై పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీల తారతమ్యం లేకుండా అఖిలపక్ష నేతలు అధిక సంఖ్యలో తరలి వచ్చి రాజు మృతదేహంపై పూలమాలలు వేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, మాజీ ఎంపీపీ ద్యాపా కృష్ణారెడ్డి, నాయకులు వీరసెరపు యాదగిరిగౌడ్, ఏలూరి రామిరెడ్డి, పీ.యాదలక్ష్మి, కొర్నా నరేష్, వెల్లంకి సోమిరెడ్డి, అనంతుల సోమన్న, తేరాల మహేందర్, తాళ్ళపల్లి లక్ష్మీనారాయణ, గూడెపు కుమార్, జోగు శ్రీశైలం, బూడిద ఉప్పలయ్య, కుమ్మరికుంట్ల రాజరత్నం, అనంతుల రాములు, అనంతుల గురుమూర్తి, కుమ్మరికుంట్ల రాజరత్నం, బండారు ఉప్పలయ్య, మందరాములు, బింగినగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంపను ప్రారంభించిన సర్పంచ్ నగేష్

ఆత్మకూరు (ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచితంగా ఏర్పాటు చేసిన మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ జన్నాయికోడే నగేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామ ప్రజల కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంను ఏర్పాటు చేసిన మల్లారెడ్డి నారాయణ్త్రి హాస్పిటల్ యాజమాన్యానికి వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ క్యాంప్ ఆర్గనైజర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్లు అంకిత, గోపి, జ్యోత్స్న, రవీనా, మౌనీష్, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామస్తులు పాశం అనంతరెడ్డి, లోడి వెంకటయ్య, పోతగాని మలేశం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నాగులపహాడ్ జాతర ఉత్సవాలు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని ప్రఖ్యాత, పురాతన శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా 18వ తారీకున జాతర ఉత్సవాలు ప్రారంభమవగా ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి కోలాంటం, కబడ్డీ పోటీలలో క్రీడాకారులు, కళాకారులు పాల్గొని ప్రధర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కాగా నేడు గ్రామంలోని విధుల వెంట దేవరమూర్తుల విగ్రహాలను ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ సంకమద్ది నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, ఉత్సవ కమిటీ గౌరవ అద్యక్షులు కొండ జానకిరాములు, సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, కమిటీ సభ్యులు కుర్రి శ్రీనివాస్, మీసాల సోములు, ఒగ్గు దేవయ్య, రాయి రమేస్, ఏపూరి నగేస్, ఒగ్గు సతీష్, మచ్చ బక్కయ్య, ఎధుళ్ల రాంరెడ్డి, సంకరమద్ది జగ్గారెడ్డి, గాజుల నాగరాజు, ఆడెపు మహేష్, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి


ఆలేరు, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):



తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ సమస్యలపై హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్‌లో మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని జిల్లా ఆర్టీఏ నెంబర్ పంతం కృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి లారీ ఓనర్స్ సమస్యలు వారికి విన్నవించమని తెలిపారు. అనంతరం గొంగిడి దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉప్పల్ డిపో అధ్యక్షులు పత్తి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ ఆలేటి అజయ్‌కుమార్, రాంతాపుర్ అద్యక్షులు ప్రతాప్‌రెడ్డి, చక్రిపురం అద్యక్షులు భగవంత్ రెడ్డి, సిద్దారెడ్డి, చందు, శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు నిధులు కేటాయించాలని వినతి

ఆలేరు, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):



ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం నిదులు మంజూరు చేయగలరని అవసరమైన సామాగ్రిని సమకూర్చగలరని అడిషనల్ కలెక్టర్‌ని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే జడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదల నగేష్ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రముఖ పాత్రికేయులు ఎంబ నర్సింలు, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌడ్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుడిని కాదు ప్రజా సేవకుడిని

**-బీర్ల ఐలయ్య**

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మోతీరం తండాలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన రెండవ రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర పల్లెపహాడ, గొల్లగూడెం, రామోజీనాయక్ తండా, ధర్మారం గ్రామాల వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. పల్లెపహాడ్ గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బిజెపి చేసిన మోసాలను ప్రజలకు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మరియు హింస, మత ద్వేషంతో బీజేపీ దేశాన్ని చీల్చుతుంటే భారతావనిని ఐక్యం చేయాలానే సంకల్పంతో భారత్ జోడో యాత్ర పేరుతో కాన్యకమారి నుండి కాశ్మీర్ వరకు 135రోజులు, 14 రాష్ట్రాలు, 4088 కీలో మీటర్లు పాదయాత్రతో ప్రేమ, శాంతి, జాతి ఐక్యత అనే నినాదంతో సాగిన రాహుల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలతో ఆలేరు నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టినమని తెలిపారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. దళితులకు సీఎం మూడెకరాల భూమి ఇస్తానని, 10 లక్షల దళిత బంధు పేర8తో కేసీఆర్ మోసం చేసారని, ఇంటికో ఉద్యోగం పేరుతో దగా చేసి నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. ధరణి పేరుతో రైతుల భూములను దోచుకున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పినా హామీ మర్చిపోయారని, ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజలందరీని ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఈ పాదయాత్రలో మండల పార్టీ అధ్యక్షుడు ధనవత్ శంకర్‌నాయక్, బ్లాక్ ప్రెసిడెంట్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెలగలరాజయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడా భాస్కర్‌రెడ్డి, ఓబిసి జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు, మండల మహిళా అధ్యక్షురాలు అయానాల చేతన్యా, మహేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు గడ్డమిది నిఖిల్ గౌడ్, నాయకులు బోరెడ్డి హనుమంతరెడ్డి, సోమల్ల వెంకటేష్, రాజేష్‌నాయక్, ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఆయిల్ ఫామ్ పంటలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక ఆదాయం పొందవచ్చునని ఆయిల్ ఫామ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక కోరారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామపంచాయతీ పరిదిలోని రైతు వేదికలో రైతులతోఆయిల్ ఫాం పంటలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయిల ఫామ్ చట్టం 1993 ద్వారా రైతు ప్రయోజనాల పరిరక్షణ కలదని, ఆయిలన ఫామ్ పంట మొక్క నాటిన నుండి నాలుగు సంవత్సరాల తర్వాత పంట మొదలై 25 సంవత్సరాల దాకా ప్రతి సంవత్సరం ఏడాది పొడుగునా ఆదాయం వస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యానవన శాఖ వారు ఆయిల్ ఫామ్ మొక్కలపై సబ్సిడీ ఎరువులపై మొదట నాలుగు సంవత్సరాల వ్యవధిలో డ్రిప్పు పద్ధతి ద్వారా నీటి యజమాన్య సదుపాయంపై సబ్సిడీ ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. ఆయిలన ఫామ్ పంట పండించడం ద్వారా కాలుష్యం నీ నివారించవచ్చునని, భూగర్భజల వనరులను సద్వినియోగం చేసుకోవచ్చని, అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను పండించి అధిక లాభాలు అర్జించాలని, వంట నూనెల స్వయం సమృద్ధి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలతో బంగారు భవిష్యత్తు కలదని అన్నారు. ఆయిల ఫామ్ పంటలను పండించే రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఎకౌంటు జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, రెండు పాస్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఫీల్డ్ ఆఫీసర్‌ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఏఈఓ ఉమారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్లను సన్మానించిన మల్లెపల్లి నాయకులు

వలిగొండ ప్రభాతవార్త:



పట్టణంలోని మల్లెపల్లికి చెందిన నాయకులు మంగళవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డిని క్యాంపు కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లెపల్లి స్మశాన వాటికకు రూ.5లక్షలు మంజూరు చేయడం, విధి, విధిన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ నిర్మించడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, మార్కెట్ చైర్మన్ కోనపురి కవిత, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, ఇ.నర్సింహ, వార్డు సభ్యులు బుంగమట్ల యాదలక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆర్.కొమరయ్య, దొంతర బోయిన, నరేష్ పల్లెర్ల, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీయం ఓటర్స్ అసోసియేషన్, రైస్‌మిల్లర్స్‌ట్రేడర్స్ సభ్యుల ఉదారత

### -డ్రైవర్ మహ్మద్ జహంగీర్ కుటుంబానికి రూ.75వేలు ఆర్థిక సహాయం

మోత్కూరు, ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సీనియర్ డ్రైవర్ మహ్మద్ జహంగీర్ కుటుంబానికి మోత్కూరు మున్సిపాలిటీ న్యూ లారీ డీసీయం ఓనర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్లు, డ్రేడర్స్ వారి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.75వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎం.డీ మునీర్, ఎండీ పక్కీర్ అహ్మద్, అధ్యక్షుడు సోమా నరేందర్, ఉపాధ్యక్షుడు ఎం.డీ.ఖయ్యూం, కోశాధికారి సలాం, సహాయ కార్యదర్శి ఎం.డీ. జానిపాషా, రైస్ మిల్లర్లు టి.శ్రీనివాస్, ట్రేడర్స్ భవాణి పిచ్చయ్య, ఎం.డీ.సమీర్, ఎం.డీ.సలీం తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**వేములపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
వేములపల్లి మండలం లక్ష్మిదేవిగూడెం గ్రామంలో మాడ్గులపల్లి మండలం పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు ఉచిత వైద్య శిభిరాన్ని మంగళవారం ఆమనగల్లు ఎంపిటిసి మేక లలితరవి, స్థానిక సర్పంచ్ చెర్కులపల్లి కృష్ణవేణిసుమన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సంజయ్, ఉపసర్పంచ్ చెన్నబోయిన లక్ష్మమ్మవెంకటనారాయణ,



గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు ఏఎన్ఎం నిర్మల, ఆశావర్కర్ శోభ, అంగన్‌వాడీ టీచర్ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నేతపై దాడి హేయమైన చర్య

**వేములపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
వరంగల్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ సోమవారం రాత్రి ఫ్లెక్స్ ఏర్పాటు చేయగా దీనిని జీర్ణించుకులేని బిఆర్ఎస్ కార్యకర్తలు అతనిపై దాడి చేయడం హేయమైన చర్య అని వేములపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దైద గిరి, పుట్టల జానయ్య, మహమ్మద్ నవీద్‌లు అన్నారు. తోట నవీన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నేతలపై దాడులు జరిగితే తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులందరం తిరగబడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సోయల్‌ఖాన్, మహిముద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చండీహోమం, రుద్రయాగం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
స్థానిక శ్రీతిరుమల తిరుపతి కళ్యాణమండపంలో మంగళవారం చండీహోమం, రుద్రయాగం , విశ్వశాంతి మహాయాగములు హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పీటలపై ఆశీనులై వేదపండితులచే శాస్త్రోక్తంగా వైభవంగా యాగ కా ర్య క్రమాలను జరిపించారు. యాగం నిర్వాహకులు, వేదపండితులు రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మలు ఎమ్మెల్యే దంపతులను ఆశీర ్వదించి సత ్కరించారు. ఈ కార్యక్రమాలలో పందిళ్లపల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, సైదిరెడ్డి, మారం వంశీకృష్ణతోపాటుభారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఉత్సాహభరితంగా ఎద్దుల పందెములు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ఆవరణలో మంగళవారం ఆరుపండ్ల సైజు ఎద్దులకు ఎద్దుల పందెములు ఉత్సాహభరితంగా, ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ప్రథమ బహుమతిని ఆర్‌ఆర్‌బుల్ రోహన్‌బాబు ఎద్దులు దక్కించుకున్నాయి. రెండవ బహుమతి బత్తుల చినబ్బాయ్ యాదవ్, పద్మావతి యాదవ్ ఎద్దులు దక్కించుకున్నాయి. ఎద్దుల పోషకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేరు. ఈ కార్యక్రమాలలో ఎద్దుల పందెముల కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, భారీ సంఖ్యలోరైతులు,



వ్యవసాయదారులు, వందలాది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సోమప్ప ఆదాయం రూ.3.67 లక్షలు

**నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మండలంలోని మహా శివరాత్రి సందర్భంగా సోమప్ప దేవాలయానికి రూ.3 లక్షల 67వేల ఆదాయం లభించినట్లు ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సోమప్ప ఆలయ ఆవరణలో హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ ద్వారా రూ.1 లక్ష 32 వేల 552లు, లడ్డు, పులిహోర ప్రసాదాల విక్రయ వేలం ద్వారా రూ.75 వేలు, కొబ్బరికాయల వేలం ద్వారా రూ.85వేలు, దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.74.75వేలు దీంతో మొత్తం రూ.3లక్షల 67వేల 337లు ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఈవో కొంకపాక మృత్యుంజయశాస్త్రి, పరిశీలకులు రమేష్, కమిటి సభ్యులు పెండెం సైదులు, లక్ష్మినారాయణ, పురాణ వీరప్పన్, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్,



మాలోతు వెంకటరావు, చం ద్రయ్య, వస్కుల సుదర్శన్, వాసవిక్లబ్ అద్యక్షులు కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీ నివాసరావు, మాలోతు నాగు, గజ్జల కోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాసరావు, నీలా రామ్మూర్తి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రహదారుల విస్తరణలో భాగంగా మున్సిపాల్టీ రోడ్డు, విద్యానగర్‌లలో ఈనెల 22 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# కోనో కార్పస్ చెట్లను తొలగించాలని సిపిఐ వినతి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార ్యవర్గసభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ హరితహారం పేరుతో ప్రభుత్వమే ప్రమాదకరమైన కోనో కార ్పస్ చెట్లు నాటిందన్నారు. వీటివల్ల మనుషులతోపాటు పశు పక్షా ్యదులకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ చెట్ల నుండి వచ్చే విషపు గాలి కారణంగా కనీసం పక్షులు కూడా వాడటం లేదని అంతటి ప్రమాదకరమైన చెట్లను ప్రభుత్వం రహదారులకు ఇరుపక్కలా నాటించడం విచారకరమన్నారు.చాలా దేశాలలో ఈ చెట్లను నిషేధించారని, తెలంగాణలో విస్తారంగా ఈ చెట్లను నాటడం వలన ప్రజలకు తీవ్రశ్వాస కోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్ర్రవేత్తలు తేల్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్‌పరిధిలో ఉన్న చెట్లను పూర్తిగా తీసివేయించడానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావులసత్యం, మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె.కరీంముల్లా, ముక్కపాటి శంకర్, సంతోష్, ఇంజమూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి విరాళం

**నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న అంగన్‌వాడీ కేంద్రం 1, 2 కేంద్రాలకు మంగళవారం నాయిని శ్రీనివాస్ రూ.3వేల విలువగల చిన్న పిల్లల ఆట బొమ్మలను విరాళంగా అందజేశారు. ఆట బొమ్మలు విరాళంగా ఇచ్చిన శ్రీనివాస్‌కు అంగన్‌వాడీ టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# నేరేడుచర్లలో రెడ్ బుక్ డే

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో మంగళవారం సిపిఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో రెడ్ బుక్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్రక మిటి పిలుపు మేరకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న రాష్ట్రంలో ప్రతి సిపిఎం శాఖలో రెడ్‌బుక్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా భారత విప్లవపోరాటం భగత్‌సింగ్ పుస్తకాన్ని చదవడం జరిగిందన్నారు. స్వాతంత్ర పోరాటంలో కామ్రేడ్ భగత్‌సింగ్ చేసిన పోరాటం, ఆయన విప్లవ స్ఫూర్తి, పట్టుదల నేటి యువతకు ఆదర్శమన్నారు. భగత్‌సింగ్ తన 23వ ఏట బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23న ఉరితీయడం జరిగిందన్నారు.నేటి ప్రస్తుత రాజకీయాలలో భగత్‌సింగ్ విప్లవస్ఫూర్తి, ఆయన చరిత్ర దేశ ప్రజలకు తెలియపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కుంకు తిరపతయ్య, నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు,జొన్నలగడ్డ వెంకన్న, శ్రీను, సత్తు కోటయ్య, గుర్రం ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లగిరి, ఖైతాపురంలో దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు సర్పంచులు అన్నారు. ఖైతాపురం, ఎల్లంబావి గ్రామాల్లో దివీస్ యాజమాన్యం ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ఆయా గ్రామాల సర్పంచులు యాదగిరి, కొండయ్యలు ప్రారంభించారు. డా॥శశిధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. కార్యక్రమాల్లో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని వేపలసింగారం గ్రామంలోని ఆర్‌సిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి విచ్చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులందరు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూరపు చూపు, దగ్గర చూపుకు వెంటనే కళ్లజోళ్లు ఇస్తారన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, గ్రామసర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులను ఆర్థికంగా బలోపేతం చేయడమే సిఎం కేసిఆర్ లక్ష్యం

## ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

యాదవులకు ఇచ్చిన మాట ప్రకారం వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సిఎం కేసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ డా॥దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లు అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ పై యాదవ సోదరులకు అవగాహన సదస్సును స్థానిక జయశ్రీ గార్డెన్‌లో యాదవలు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో 7671 లబ్ధిదారులకు రూ. 1.58 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటూ జీవాలను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిహెచ్‌ఓ డా॥వి.కృష్ణ, ఎడి ఐలయ్య, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపిలు గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ చింతల



దామోదర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త పర్వతాలు, గుండెబోయిన అయోధ్య యాదవ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, కడగంచి వెంకటేశం, బండారు నర్సింహ, సూర్యనారాయణ, చిన్నం బాలరాజు, బచ్చనగోని గాలయ్య, సత్తయ్య, ఐలయ్య, నల్ల గణేష్, చిలుకల మల్లేశం, నర్రి నర్సింహ, సుభాష్, నల్ల పర్వతాలు, గిర్కాటి నిరంజన్, లక్ష్మయ్య, కొండె శ్రీశైలం తదితరులున్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని కరక్కాయలగూడెం గ్రామంలో గ్రామపంచాయితీనందు గ్రామ పారిశుద్య ప్రణాళిక, సర్వే కార్యక్రమం, ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలించడంలో భాగంగా గ్రామపంచాయితీ ఆవరణలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో షేక్ మౌలానా, సర్పంచ్ కీతాజయమ్మ ధనమూర్తి, ఉపసర్పంచ్ కల్పన, సూర్యపేట ఎన్‌బిఎం కోఆర్డినేటర్ హరి, మండల ఏపివో , ఏపిఎం, పంచాయితీ కార్యదర్శులు టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఏవోలు, గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం : బిజెవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి

బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జ్ఞప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యమౌతుందని బిజెవైఎం రాష్ట్ర కోశాధికారి, శక్తి కేంద్ర సమావేశ ముఖ్య అతిథి అంబటి తరుణ్‌రెడ్డి అన్నారు. బిజెపి బరోసా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సీ కాలనీ వద్ద జరిగిన కార్నర్ సమావేశం పొట్ట నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. బ్రహ్మణపల్లి చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం వెనుక ఏదోక స్కామ్ ఉంటుందని, కేసిఆర్‌కు దోచుకోవడం, దాచుకోవడమే ముఖ్య ఏజెండాతో పనిచేస్తున్నారన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా విచక్షణారహితంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళ తీయిస్తున్నారని విమర్శించారు. కేసిఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ




సభ్యులు దేవరప్పుల శ్రీధర్, వెంపటి సుదర్శన్, దీకొండ సత్యనారాయణ, పొట్ట భాస్కర్, ఆకుల సాయికుమార్, పెంచికల సాయి ప్రసాద్, వంగూరి వరంకుశం, గణేష్, రవి, సతీష్ నాయక్ తదితరులున్నారు.

# దాడికి నిరసనగా సిఎం కేసిఆర్ చిత్రపటం దగ్ధం



చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

వరంగల్‌లో యువజన కాంగ్రెస్ నేత తోట పవన్‌పై జరిగిన దాడికి నిరసనగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బాలమూరి పిలుపు మేరకు శనివారం చౌటుప్పల్లుప్లక ఎర్రగోని నవీన్ ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దాడులకు పాల్పడితే తాము కూడా దాడులు చేయాల్సి వస్తుందన్నారు. దాడికి కారణమైన ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌పై కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు జువ్వి నర్సింహ, ఊదరి రవి, పున్న శివ, ఎర్ర శ్రీధర్, ఎర్రగోని శివ, సందీప్‌చారి తదితరులున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను స్థానిక ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ కెవి.కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులున్నారు.

# హరితహారంలో నాటిన మొక్కలను రక్షించుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలోఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ఎంపిపి పరిశీలించారు. అనంతరం సత్రంనుండి శివాలయంవరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనిలో వికలాంగుల గ్రూప్‌లో ఉన్న 38 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో శైలజ, అరుణ, శైలజ, నాగలక్ష్మి, మొగలాలి పాల్గొన్నారు.

# రైతుల అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పైళ్ల : బొక్క జైపాల్‌రెడ్డి

*బీబీనగర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)*

రైతులు వేసవి కాలంలో ఇబ్బందులు కలుగకుండా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అండగా ఉంటున్నారని మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మక్త అనంతారం గ్రామంలో కాల్వలో గుర్రపు డెక్క తొలగింపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బునాదిగాని కాలువ ఇరువైపులా గుర్రపు డెక్క ఆకు, కంప చెట్లు పేరుకపోయి నీటి ప్రవాహంను తగ్గించడంతో వేసవిలో 24 గంటల విద్యుత్ వల్ల ముగ్ధంపల్లి గ్రామం వరకు భూములకు నీళ్లు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తన సొంత నిధుల ద్వారా కాలువలో ఉన్న గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపట్టి రైతులకు అండగా నిలుస్తున్న మహోన్నత నేత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. రైతులకు అండగా ఉంటున్న ఎమ్మెల్యేకు ఆయన రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మక్త అనంతారం గ్రామ సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్, ముగ్దుంపల్లి సర్పంచు పిసుక లక్ష్మీ లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, శెట్టి నరేష్ యాదవ్, పాదం శ్రీరాములు, బొక్క రాంరెడ్డి, ఐలయ్య, బాల్‌రెడ్డి, రైతులు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే పైళ్లను కలిసిన శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ కమిటీ

*బీబీనగర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)*

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఇటీవల ముగియడంతో బ్రహ్మోత్సవాలకు సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దంపతులకు ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్‌లతో కలిసి శ్రీ లింగ బస్వేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి మాట్లాడుతూ శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తన సొంత నిధులతో అమ్మవారికి మూడు లక్షల విలువ చేసే నగలను బహుకరించారన్నారు. దీంతో పాటు బ్రహ్మోత్సవాలకు సుమారు రూ.4 లక్షలను అందజేశారన్నారు. ఆలయ కమిటీ పక్షాన, గ్రామ ప్రజల పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ఇఒ నరేందర్‌రెడ్డి, ధర్మకర్తలు గోరుకంటి ముత్యాలు, యర్రబోతు భాస్కర్, పూజారులు శేఖర్ పంతులు, రాంసింగ్, గ్రామశాఖ అధ్యక్షులు ఆల్వ బలవంతరెడ్డి, బద్దం సురేష్ తదితరులున్నారు.

# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన చంద్ర ఫోటో స్టూడియో యజమాని దాకోజి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంకు గురి కాగా అతడికి ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.26500ల నగదును మంగళవారం పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల ధ్యక్షులు తోర్పునూరి సాయిలు, మెట్టు రామచంద్రారెడ్డి, విశ్వనాథ్ చంద్రశేఖర్, చింతల గణేష్, కందగట్ల కృష్ణ, కత్తుల ప్రవీణ్, సుక్క స్వామి, గంగాపురం కాటం రాజు, వనం రుషి, తమ్మకొండ నవీన్‌కుమార్, మహేందర్, శివ, పరమేష్, ఎస్.పి.శంకర్, భారత మధు, రాఘవేంద్ర, కృష్ణ, బేర రాజు, నరసింహా, శివకుమార్‌చారి తదితరులున్నారు.

# లారీ బోల్తా, క్లీనర్ మృతి

*తిరుమలగిరి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మున్సిపాలిటీకేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో క్లీనర్ మృతి చెందగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ నుండి సూర్యాపేట వైపు వెళుతున్న తిరుమలగిరి అంబేద్కర్‌నగర్ కాలనీ సమీపంలో లారీ బోల్తా పడిన ప్రమాదంలో క్లీనర్ శివ మృతి చెందగాడ్రైవర్ జానీకి గాయాలయ్యాయని తెలిపారు. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మృతుని కుటుంబానికి పరిహారం చెక్కు అందజేత

*బీబీనగర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)*

బీబీనగర్ మండం చిన్న పలుగు తండాకు చెందిన బానోతు రమేష్ ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి మంగళవారం రూ.5 లక్షల విద్యుత్ శాఖ పరిహారంను ఆయన మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బుచ్చాలు నాయక్, సంతోష్ నాయక్, రమేష్ నాయక్, జయరాం బికినా తదితరులున్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)*



దేశంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అమరవీరుల స్మారకభవనంలో రెడ్ బుక్‌డే సందర్భంగా భారత విప్లవ కెరటం భగత్‌సింగ్ అనే అంశంపై మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చేసిన పోరాటాల త్యాగం నేటి యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. నేటి పాలకులు కార్మిక, కర్షక, కూలీలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, బ్రహ్మం, వట్టెపు సైదులు, మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, సుందర మాళేశ్వర్‌రెడ్డి, తుమ్మకొమ్మ యోనా, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, మాజీ సర్పంచ చింతకుంట్ల వీరయ్య, మీగడ రాములు, మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వీరమల్లు, ఎలక సోమయ్య, వెంకటనారాయణ, వీరబాబు,మాధవరావు, సైదులు, నర్సింహాచారి, షేక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఏఈకి వినతి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:*



హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో లోవోల్టేజీ సమస్య అధికంగా ఉందని వార్డులోని వీబీ నగర్‌కు, ఎస్సీ కాలనీకి 100 కెవీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని హాలియా ఏఈకి వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని వార్డులో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అదే విధంగా 15 స్థంబాలకు బంచిడ్ కేబుల్ తీసేసి కండక్టింగ్ వైర్ అమర్చాలని వినతి పత్రంలో కోరారు.

# మానవాళి మనుగడకు మాతృభాష దోహదం

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:*



మానవాళి మనుగడకు మాతృభాష దోహదపడుతుందని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. మంగళవారం పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమ్మ భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి దేశ భాషలందూ తెలుగు లెస్స అన్న నానుడి నిజం చేయాలని మానవాళి మనుగడకు మాతృభాష శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాల్లో అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోందని ఏస్థాయిలో ఉన్న ఎప్పుడు కూడా మాతృభాష ప్రాధాన్యాన్ని మరువకూడదన్నారు. ఈసందర్భంగా వర్ధమాన కవయిత్రి ఓరువాల సరితానరేస్, తెలుగు ఉపాధ్యాయులు తీగల మల్లీఖార్జున్‌లను పూలమాలలతో , శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకల బట్టిలోని బడి బయట పిల్లలను అంగన్‌వాడీలో నమోదు

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:*



అనుముల మండలం అలీనగర్ సమీపంలో ఇటుకుల బట్టిలో పని చేస్తున్న కార్మికుల చిన్నారులు బడి బయట ఉన్న పిల్లలను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి సందర్శించి వారిని గుర్తించి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఫర్జానాతో వారి పేర్లను నమోదు చేయించారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని, ప్రీ స్కూల్ విద్య, న్యూట్రిషన్ గురించి వివరించారు. అనంతరం ఇటుకల బట్టి ఓనర్లతో మాట్లాడి ఆటో ఏర్పాటు చేయాలని సూచించారు. అట్టి చిన్నారులనుఅ ంగన్‌వాడీకి తీసుకువచ్చి వారి బరువు, ఎత్తు, పోషణ స్థితి ప్రాముఖ్యత, బాలామృతం, 16 గుడ్లు టీహెచ్ఆర్ ఇవ్వడం జరుగుతుందని, అంగన్‌వాడీ స్కూల్ నుంచి అందే ఫుడ్ దాని ద్వారా అందే పోషకాల గురించి వారికి తెలియజేశారు.

# పశుసంపదను సంరక్షించుకోవాలి: రాంచందర్‌నాయక్

త్రిపురారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయానుబంధరంగాలైన పాడి పరిశ్రమను ప్రోత్సాహించాలని అందులో అర్థికస్వావలంబన దిశగా రైతులు అదనపు అదాయం పొందేందుకు పశుసంపదను సంరక్షించుకోవాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అద్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు అరోగ్య, గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటిలు పనిచేయాలన్నారు. అనంతరం చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ పరిధిలోని పశుసంపద అధికంగా గల గ్రామాల్లో నల్ల, తెల్లజాతి పశువులకు ఎలాంటి వ్యాధులు సోకుండా ముందస్తుగా పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో టీకాకరణ కార్యక్రమం చేపట్టడంతో పాటు ఉచితంగా వ్యాక్సిన్‌లు, మందులు అందజేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సత్యనారాయణపురంలో రైతుల సహకారంతో శిబిరాన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సుమారు 60 పశువులకు చికిత్స చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, ఎఎంసి కార్యదర్శి శ్రీపాద వేణుకుమార్, వైస్‌చైర్మన్ మెరుగు రామలింగయ్య, వైద్యాధికారులు డాక్టర్ సంకలమద్ది శశికళ, జ్ఞానేశ్వర్‌ప్రసాద్, మేగ్యానాయక్,



ఎఎంసి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజుయాదవ్, షేక్ ఖాసీం, కందుల యాదయ్య, దైద రవి, సత్యనారాయణరెడ్డి , నీలా మోహన్‌రావు, రేపాల శ్రీను,దిలీప్, గోగుల వెంకన్న, సత్యావతి, లచ్చయ్య, అదర్శ రైతు వేగుళ్ల తాతారావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఫామోజు వెంకటాచారి, నాయకులు రాయనబోయిన వెంకన్నయాదవ్, చంద్రమోహన్, వెంకటేశ్వర్లు , వేగుళ్ల శ్రీనివాస్‌తో పాటు మార్కెట్ కమిటి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కంటి వెలుగు వినియోగించుకోవాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలపరిధిలోని రాజానాయక్‌తండా గ్రామపంచాయితీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి నెమరుగొముల స్నేహలత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు పరీక్షలు చేయించుకొని అవసరం ఉన్నవారు ఉచితంగా మందులు, అద్దాలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌మల్లెల వందన, సిహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, సంధ్యారాణి, పంచాయితీ కార్యదర్శి కిరణ్, సబి, రజిత, రజిని, ఎల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

శ్రీసంత్ సేవాలాల్ గిరిజనుల అరాధ్యదైవం దేవుని జయంతి ఉత్సవాల్లో భాగంగా నాగునాయక్, రవినాయక్, సిద్దూనాయక్, బిఎల్‌అర్ బ్రదర్స్ అధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బిఎల్‌అర్ కార్యాలయం నుండి రవీంద్రభారతి దగ్గర ఉన్నటువంటి సేవాలాల్ భవనం వరకు సేవాలాల్ పాలరాతి విగ్రహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామాజికవేత్త, మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోలీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) మాట్లాడుతూ సేవాలాల్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బంజారాలను ఏకతాటిపై తెచ్చిన ఘనత సేవాలాల్‌కే దక్కిందన్నారు. ఈ



కార్యక్రమంలో పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, పల్లీ, మాన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శిక్షణ

తిరుమలగిరి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తొండ, మామిడాల రైతువేదికలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ప్రస్తుతం పంటకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి పథకంకు ఇంకా మండలంలో 469 మంది ఈకెవైసి చేసుకోలేదని, ఈకెవైసి చేసుకొని రైతులుతదుపరి విడత వచ్చేలోపు ఈకెవైసి చేసుకోవాలని లేనిఎడల తదుపరి విడత డబ్బులు జమ కావని తెలిపారు. 208 మంది రైతుల వారి అకౌంట్‌కు ఆధార్‌లింక్ చేసుకోకున్నా ఎంపిసిఐ పెండింగ్‌లో ఉన్నారని రైతులు కూడా తమబ్యాంక్ అకౌంట్‌కు ఎంపిసిఐ ప్రక్రియను సంబందిత బ్యాంక్‌లో చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వెంకటరెడ్డి, శ్రీను, స్థానిక సర్పంచ్ కరుణాకర్, రైతులు పోతరాజు వెంకటయ్య, దూపటి యాదయ్య, శ్రీశైలం, ఇస్లావత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దళిత పేదలకు దళితబంధు : రామాంజి

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 21 ప్రభాతవార

అర్హులైన పేద దళితులకు దళితబంధు పథకం ఇవ్వాలని టిఎంఅర్‌పిఎస్ మిర్యాలగూడ ఇంచార్జి రామాంజి సైదులు అన్నారు. మంగళవారం టిఎంఅర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ పిలుపు మేరకు పట్టణంలో ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేద దళితులకు అందజేయడం సంతోషకరమని, ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఇవ్వాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంఅర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకపంగ కాశయ్య, మాదిగ జిల్లా నాయకులు పుల్లెంల ఏడుకొండలు, బొజ్జహనుకు పౌలు, ఇంద్రపల్లి శ్రీనివాస్, కందుల పెద్ద సైదులు, పరిగి రంజిత్, కొలకొండ సత్యం, కలకొండ శ్రీను, కొండేటి చంద్రయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్య పరిష్కారానికి సమీక్ష



తిరుమలగిరి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకై తిరుమలగిరి మండలపరిషత్ కార్యాలయంలో మిషన్‌భగీరథ అధికారులు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులతో మంగళవారం ఎంపిపి నెమరుగొమలు స్నేహలత అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తుండటంతో గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో ఉమేష్‌చారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ మహేష్, వాటర్ గ్రిడ్ ఏఈఈ జాన్‌పడ్, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి అత్మహత్య

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



జీవితంపై విర్తకి చెంది వ్యక్తి అత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చర్చిబజార్‌కు చెందిన విజయ్(35) పెయింటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తరుచు భార్యభర్తల మద్య గొడవలు రావడంతో మృతుడు విజయ్‌ను భార్య వదిలేసి వెళ్లింది. అది అవమానంగా భావించిన మృతుడు మంగళవారం అద్దంకి-నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై ఖలీల్‌దాబా వద్ద లారీకి ఎదురెళ్లి అత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఒన్‌టౌన్ సిఐ రాఘవేంద్ర తెలిపారు.

# మాతృభాషా పరిరక్షణకు కృషి చేయాలి

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త




తేటతెనుగులాంటి మాతృభాషా పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ప్రముఖ అనువాదకురాలు డాక్టర్ కిలారి స్వర్ణలత అన్నారు. కెఎన్‌ఎం డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా అమె ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులతో ముఖాముకి మాట్లాడారు. ప్రపంచ కథలలోని పాత్రలకు రూపానిచ్చిన చిత్రకారుడు థామస్ ఎడ్మండ్ క్లింట్ జీవితంపై అమ్ముినాయర్ రాసిన పుస్తకాన్ని తెలుగులో లిప్తకాలపు స్వప్నం పేరిట తెలుగులో అనువాదం చేశారు. మట్టమనిషి వేనేపల్లి పాండురంగారావు, ప్రముఖగాయకుడు అధోని రవి, ప్రముఖ కవి అరవింద్, కస్తూరి ప్రభాకర్, రాంరెడ్డి , వెంకటరమణ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1,2 ప్రోగ్రాం అఫీసర్లు ఎన్.కోటయ్య, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:

దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ నందు ఈ నెల 23వ తేదీన వాహనాలు వేలం ఉంటుందని ఎక్సైజ్ సిఐ వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. 2వీలర్, 4వీలర్ వాహనాలు వేలం వేయబడుతుందని, వేలంలో పాల్గొనదలచినవారు 4వీలర్స్‌కు 30వేల రూపాయలు ,టూవీలర్స్‌కి 10వేల రూపాయల డిపాజిట్ చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ వేలంలో వాహనానిన కొనని ఎడల డిపాజిట్ డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల మంజూర్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తుదిదశకు చేరుకున్న సమయంలో నల్లగొండ మున్సిపాలిటి పరిధిలో ఈ రోజు 1,2,18,19 వార్డులకు కలిపి 18వ వార్డులో ఉన్న స్వరాజ్ భవనంలో ఈరోజు 18వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి గడిగ హిమబిందు శ్రీనివాసులు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన ఇళ్ళ లేని వారు దరఖాస్తు చేసుకొని స్వంత ఇంటి కల నెరవేర్చుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భాషపాక సుధీర్, 2వ వార్డు కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, సంధినేని జనార్ధన్ రావు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ భానుకుమార్, జవాన్ శివ, వార్డుకు సంబంధించిన రిసోర్స్ పర్సన్లు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం : పిల్లిరామరాజు యాదవ్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



నల్లగొండ నియోజకవర్గంలో ఈరోజు వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తూ అండగా ఉంటున్నా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ నల్లగొండ మండల చందనపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల ఇద్దయ్య కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం, నల్లగొండ మున్సిపాలిటి 20వ వార్డుకి చెందిన మహమ్మద్ రషీద్ కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం, నల్లగొండ మున్సిపాలిటి 04వ వార్డు కేశరాజుపల్లికి చెందిన బొజ్జ యాదయ్య కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం ఈరోజు మొత్తం 3 కుటుంబాలకు రూ. 30,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బషీరోద్దిన్ అబిద్4 వార్డు అధ్యక్షులు ముత్తినేని సంపత్ కుమార్, బంగారి యాదవ్, గుండెబోయిన లింగస్వామి, పండగ లింగస్వామి, కాశమళ్ళ విజయ్, ఉప్పులజానకిరాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హాథ్‌సే హాథ్ జోడో యాత్ర

చింతపల్లి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:



హాథ్‌సే హాథ్ జోడో యాత్ర చింతపల్లి మండలంలో కొనసాగు తుండగా యాత్రకు భారీ స్పందన వస్తోంది. కాంగ్రెస్ నేతలకు డప్పు చప్పుళ్ళ, మంగళహారతులతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. మంగళ వారం వింజమూరు, ధైర్యపురితండా, బట్టుగూడెం, బద్దవోనిగూడెం గ్రామాలలో యాత్ర సాగింది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజలకు వివరించారు. అదేవిదంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ,వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో ,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కంటివెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

కంటివెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కుర్మేడ్ సర్పంచ్ రుద్రమదేవి అన్నారు. మంగళవారం కుర్మేడ్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ శరీర భాగాలలో కళ్ళు అతి ముఖ్యమైనవని వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కంటి వెలుగును ప్రవేశపెట్టిందని అన్నారు. ఉచిత కంటివెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి కళ్లజోళ్లు , మందులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుంభం శ్రీశైలం గౌడ్, హెచ్‌ఈవో వెంకటాచారి, కానయంప్ అధికారిని మీనామాదురి, ఆప్తోమేజిస్ట్ సుకన్య,ఏఎన్‌ఎంలు ,ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## హజ్రత్ ఇందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ ఉర్సు గోడపత్రిక ఆవిష్కరణ

చింతపల్లి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

మత సామరస్యాలకు అతీతంగా జరిగే ఉత్సవాలలో మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలం గోడుకొండ గ్రామంలోని హజ్రత్ ఇందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ ప్రథమ ఉర్సు ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి ఉర్సు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయిని మత సామరస్యాలకు అతీతంగా ప్రజలు పాల్గొనాలని కోరారు. స్వామివారికి గంధం సమర్పణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించచడతాయని, అదేవిదంగా భక్తులు కందూర్లు మొక్కులు చెల్లించడం, దీపారాధన కార్యక్రమాలు ఉంటాయని దర్గాకమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షైక్ షుకూర్, నూర్ జంగయ్య, నూర్ సత్తయ్య, మజావర్లు యండి. యూసుఫ్, యండి. ఖలీల్ బేగ్, యండి. రఫీక్, గోపి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కుటుంబసభ్యలను పరామర్శించిన వేముల వీరేశం

కేతేపల్లి,ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలోని పలువురు కుటుంబ సభ్యులను నకిరేకల్ మాజీ వేముల వీరేశం మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. నెల్లిబండ గ్రామానికి చెందినబోయిల్ల సిసింద్రి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ గ్రామానికి చెందిన బొడ్డురామలింగయ్య, కొప్పుల జానయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వేముల వీరేశం వేరువేరుగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలోమృతి చెందిన అదే గ్రామానికి చెందిన బయ్య ప్రేమ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.

## సమాచార హక్కు వికాస సమితి గౌరవ అధ్యక్షుడుగా రజనీకాంత్

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:



సమాచారహక్కు వికాస సమితి దేవరకొండ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా కర్ణకంటి రజనీకాంత్ నియామకం అయ్యారు. నల్లగొండలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి. జిల్లా అధ్యక్షులు సైదులుగౌడ్‌లు ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ సమాచారం పొందడం మన హక్కుఅని, అదేవిదంగా ఆర్‌టిఐపై ,ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ప్రజలు ఆర్‌టిఐని వినియోగించుకోవడంలో సహాయ పడతామని తెలిపారు. అదేవిదంగా సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, శివ, ఉపేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ కాలనీలో డ్రైనేజీకి కొలతలు

తిరుమలగిరి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు పద్మశాలీ కాలనీలో నూతన డ్రైనేజీ నిర్మాణం కొరకు మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఆధ్వర్యంలో కొలతలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాల్టీలో ప్రతి వీధిలో డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో మున్సిపాల్టీని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ కమీషనర్ దండు శ్రీను, వర్క్‌ఇన్‌స్పెక్టర్, మున్సిపాల్టీ సీనియర్ అసిస్టెంట్ ఖదీర్, పరుశురాములు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పశుసందను కాపాడుకునేందుకు వాటికి సోకే వ్యాధుల నివారణ కొరకు పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో చేపట్టే ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ సంకలమద్ది శశికళ అన్నారు. పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో గొర్రెలు, మేకలకు సోకే వ్యాధుల నివారణకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఈనెల 22 నుండి వచ్చే నెల 2 వరకు అయా గ్రామాల్లో మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 22న త్రిపురారం, పెద్దదేవులపల్లి, అంజనపల్లి, 23న త్రిపురారం, పెద్దదేవులపల్లి, నీలాయిగూడెం, 24న కంపసాగర్, బాబుసాయిపేట, రాగడప, 25న కంపసాగర్, కామారెడ్డిగూడెం, పల్కతండా, 27న బెజ్జికల్, కంపాలపల్లి, మాటూర్, 28న మర్రిగూడెం, కొణాలపల్లి, బొర్రాయిపాలెం, మార్చి 1న సత్యనారాయణపురం, దుగ్గేపల్లి, అప్పలమ్మగూడెం, 2న జి.అన్నారం, చెన్నాయిపాలెం, డొంకతండా గ్రామాల్లో పశువైద్య సిబ్బంది బృందాలు ఏర్పడి టీకాకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రామయ్య మృతి బాధాకరం

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:



చందంపేట మండలం తెల్దెవరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త బెల్లి రామయ్య మృతి బాధాకరం అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం రామయ్య మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామయ్య మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, బంజారా సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్, బొద్దికూరా మహలక్ష్మయ్య, శవ్వ నారాయణ, సర్పంచులు దేవా, పాపా నాయక్, మల్లేష్, బొడ్డుపల్లి కృష్ణ, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ శిక్షణ

## ఎంపిపి బాలాజి నాయక్

అడవిదేవులపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు సోకవని మండల ఎంపిపి బాలాజి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదిక నందు నిర్వహించిన స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పంచాయితీల కార్యదర్శులకు, సర్పంచులు, వివోఏలు, క్షేత్ర సహాయకులకు ఎస్బీఎం(జి) ఫేస్-2 ఇంప్లిమెంటేషన్, భారత్ మిషన్ గ్రామీణ శిక్షణ ఫేస్-11అనే అంశాలపై మూడురోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ ఇందులో భాగంగా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వాడిన నీటి నిర్వహణ , గ్రామ పారిశుధ్య ప్రణాళిక తయారి తదితర అంశాలపై జిల్లా కోఆర్డినేటర్ జి.శంకర్‌బాబు, మొహిమొద్దీన్‌లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



ఎంపిడివో మసూద్ షరీఫ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త మల్లారెడ్డి, జీలకరకుంట తండా సర్పంచ్ కుర్ర పకీరా, సర్పంచులు బాలునాయక్, ప్రియాంక, మాజి సర్పంచ్ కుర్ర శ్రీను, ఏపివోలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సంఘబంధం అధ్యక్షులు,విఏలు, ఏఎస్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే తపాలా సేవలు

అనంతగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రజలు పోస్టాఫీస్‌కు రాకుండానే వారి ఇంటి వద్దనే ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతా కొరకు నమోదు చేసుకోవచ్చని పోస్టల్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రాంపురం పోస్టల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ నెల 20వ తారీకు నుండి 24వ తేదీ వరకు తపాలా శాఖ వారి దేశవ్యాప్తంగా పొదుపు ఖాతాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ వారోత్సవాల్లో భాగంగా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా వివిధ రకాల కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత ఒకటిన్నర శతాబ్దంగా ప్రజాసేవలో నిమగ్నమైన తపాలా శాఖ వివిధ రకాల స్కీములతో ప్రజలతో కొనసాగిస్తున్న సంబంధాలు తోడుగా వారికి మరింత చేరిపోయేలా తపాలా శాఖకు చెందిన వివిధ పథకాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే వెసులుబాటును కల్పించామన్నారు. పోస్ట్ ఇన్ఫో అప్లికేషన్ గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను నమోదు చేసుకుంటే వారి వివరాల ప్రకారం ఖాతా తెరచి పాస్‌బుక్‌ను వారి ఇంటి వద్దనే అందజేస్తామని తెలిపారు. ఇందుకు అదనపు రుసుము కూడా వసూలు చేయమని తెలిపారు. ఇప్పటికే ఖాతా ఉన్న వారు ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రికరింగ్ డిపాజిట్లు, టైం డిపాజిట్, పిపిఎస్ ఖాతాలో చేసుకునే



సదుపాయం కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. తమ ఖాతా సమాచారాన్ని ఈ పాస్‌బుక్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. మరింత సమాచారం కోసం 18002666868ను సంప్రదించాలన్నారు.

# రాజకీయాలే బిసి,ఎస్సీ,ఎస్టీల వృత్తి

## డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్

కట్టంగూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాజకీయాలు చేయడమే బీసీ,ఎస్సి,ఎస్టీలు తమ వృత్తిగా స్వీకరించాలని డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగు కులాలైన బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం కోసం చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర మంగళవారం కట్టంగూర్ మండలం అయిటిపాముల, కట్టంగూర్, కలిమెర, పరడ గ్రామాల్లో కొనసాగిన సందర్భంగా ఆయా గ్రామాల్లో డిఎస్‌పి జెండాలు,శిలఫలకం ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయాలు చేయడం అగ్రకుల రెడ్డి,రావు, కమ్మ కాపుల సొత్తు కాదని, రాజకీయాలు చేయడం బీసీ,ఎస్సి,ఎస్టీల సొత్తు అని అన్నారు.ఈదేశాన్ని కట్టింది బీసీ,ఎస్సి,ఎస్టీలని దేశ నిర్మాణంలో అగ్రకులాల పాత్ర లేదన్నారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ కింద ఆయకట్టు సాగులో బీసీ, ఎస్సీ ఎస్టీలు పండించే పంటలతోనే ప్రపంచానికి అన్నం దిరుకుతుందని కానీ రెక్కలు ముక్కలు చేసుకుని పంటలు పండించే సబ్బండ కులాలకు అన్నం దిరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క అగ్రకులాల రక్త మాంసాలతో పంటలు పండించడం లేదని అణగారిన కులాలు రక్త మాంసం చిందిస్తేనే పంటలు పండుతున్నాయని తెలిపారు.



సబ్బండ కులాల అందరం ఏకమై స్వరాజ్య సమరం చేద్దామని పిలుపునిచ్చారు.మనఓట్లుమన ప్రభుత్వాన్ని స్థాపించుకుందామన్నారు.కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు సైదులు, మండల అధ్యక్షులు సిహెచ్ గిరి ,వంశీ ,సాయి, లక్ష్మణ్,బాలయ్య,శేఖర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



క్రీడలు శారీరక ఉల్లాసంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని స్థానిక పిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కట్టంగూర్ మండల హైస్కూల్‌స్టంటర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ క్రీడలలో ప్రతి ఒక్కరు రాణించాలని, రేపటి తరానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడాకారులకు తనవంతు సహాయ,సహకారం ఎల్లవేళలా ఉంటుం దన్నారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి కొండ లింగస్వామి, సర్పంచులు చెనగోని సతీష్‌గౌడ్, అయితగోని నారాయణ, సుంకరబోయిన వెంకన్న, మేడ రేణుక, నాయకులు పెద్ది యాదిగిరి, గడుసు సుధీర్‌రెడ్డి,మిట్టపల్లి శివశంకర్, గుండాల మల్లేష్‌గౌడ్, ఐతగోని నర్సింహ, గోశిక అంజన్‌కుమార్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, బెజవాడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చదివిన పాఠశాలకు గుర్తింపు తేవాలి

కట్టంగూర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు గుర్తింపును తీసుకురావాలని డిజిపి కార్యాలయం యందు డిఎస్‌పిగా పనిచేస్తున్న సి.వంశీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బొల్లేపల్లి ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన పరీక్ష ప్యాడ్‌లను,పెన్నులను,స్కేల్స్,స్నాక్స్ ను అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి చదివిన పాఠశాలకు,ఉన్న ఊరుకు,కన్న తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తేవాలంటూ స్ఫూర్తిదాయకమైన సలహాలను,సూచనలను అందజేశారు.ఈకార్యక్రమంలో సర్పంచి మేడ రేణుక,స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశం, ఉపాధ్యాయుని బృందం, బొల్లేపల్లివాసి,కానిస్టేబుల్ పోగుల వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:

ఇంట్లో బట్టలు ఆరవేస్తుండగా దండెం తీగకు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి గృహిణి అక్కడికక్కడే మృత్తి చెందిన సంఘటన మండలంలోని అజ్మాపురం గ్రామపంచాయితీలోని కోట్టాలగడ్డ గ్రామంలో మంగళవారం నాడు చోటుచేసుకుంది.గుడిపల్లి పోలీసు లు,బ



ందువులు తెలిపిన వివరాలు ప్రకారం కోట్టాలగడ్డ గ్రామానికి చెందిన ఇరిగి అలివేలు 33సం,మంగళవారం ఉదయం సమయంలో తన ఇంటిలో బట్టలు ఆరవేస్తుండగా..బట్టలు ఆరేయడానికి ఉన్న దండెం తీగకు కరెంట్ షాక్ పాస్ అవడంతో కింద పడిపోయింది,గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న గుడిపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలాన్నికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.మృతురాలికి కుతూరు,ఇద్దరు కుమారులు కలరు, భర్త ఇరిగి చెన్నయ్య ఫిర్యాదు మేరుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు



చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి, తెలిపారు.ఆయన వెంట స్థానిక సర్పంచ్ ఆదిరాల నగేష్ బందువులు ఉన్నారు.

# చలకుర్తి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

పెద్దవూర, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల చలకుర్తిలో జరిగిన స్వపరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా కిరణ్, జిల్లా కలెక్టర్ జి.భారత్, జాయింట్ కలెక్టర్‌గా పి.శివ, తహశీల్దార్‌గా గిరి, జిల్లా విద్యాధికారి బి.నగేష్, మండల విద్యాధికారిగా కె.కార్తీక్ బుధవారం జరిగిన స్వపరిపాలన దినోత్సవ వేడుకల్లో వివిధ పాత్రలు పోషించి అందరిని మెప్పించారు. ఈ జడ్పీహెచ్ఎస్ చలకుర్తి ప్రధానోపాధ్యాయులు జార్జ్, ఉపాధ్యాయులు సైదానాయక్, జనిక, రేణుక, ఉమామహేశ్వరి, శ్యాంబాబు, నారాయణరెడ్డి, సహదేవి, శాంత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేతబడుల అనుమానంతో ప్రజలు భయాందోళనలు

**రాజాపేట ప్రభాతవార్త:**

ఆధునిక కాలంలో చేతబడులతో ప్రజలను కొందరు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అమావాస్య వచ్చిందంటే చాలు ఇంటి ముందు, వ్యవసాయ బావి వద్ద కుంకుమ, పసుపు, నిమ్మకాయలు వేసి మానసిక మనో వేదనకు గురి చేస్తున్నారు. దీంతో ప్రతి ఇంటిలో మామూలుగా ఏర్పడే ఇబ్బందులతో చేతబడి అనుమానంత ప్రజల తీవ్ర భయాందోళనలకు గురై అనారోగ్యాలకు గురవుతున్నారు. సోమవారం అమావాస్య కావడంతో మండల కేంద్రానికి చెందిన కాకళ్ళరామచంద్రం వ్యవసాయ బావి వద్ద కోడి మెడ కట్ చేసి వేయడంతో పాటు పసుపు, కుంకుమ, అద్దాలు, గొర్రె పక్కటెముకలు, పూలదండలు, కొబ్బరికాయలు ఇలా పలు



వస్తువులను రామచంద్రం బావి వద్ద బాటొక అడ్డంగా వేశారు. గత ఏడు నెలల క్రితం ఇదే మాదిరిగా బావి వద్ద, ఇంటి వద్ద కూడా చేతబడి చేసినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడు నెలల క్రితం ఇలానే నిమ్మకాయలు, కుంకుమ, పసుపు వేయడంతో ఇబ్బందులు పడ్డామని, అమావాస్య వచ్చిందంటే ఇలానే తమను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఫోటోలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. ఆధునిక కాలంలో ఇలాంటి పనులు ఏమిటి అని కొందరు ప్రశ్నిస్తుండగా, చేతబడి అనేది బూటకమని నమ్మాల్సిన పనిలేదని కొందరు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భయాందోళనలకు గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజాపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బిర్రు శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల మంగళవారం మండల జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ మాట్లాడుతూ.. శ్రీనివాసులు మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధ్యాన కార్యదర్శి గొట్టిపాముల నరసింహులు, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, కోశాధికారి కనకుంట్ల శేఖర్, కార్యదర్శి భూపతి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిలు బాలరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేణికుంటలో ప్రజా గోస, బీజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం

**రాజాపేట ప్రభాతవార్త:**

ప్రజా గోసా, బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో భాగంగా రాజాపేట మండలం రేనిగుంట శక్తి కేంద్ర ఇంచార్జ్ శేఖర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్నర్ మీటింగ్‌లో ముఖ్యఅతిధిగా బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలేరు అసెంబ్లీలో పాలక్ పరకాల మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు ఐరన్ శ్రీధర్, వార్డు సభ్యులు బూరుగు రాణి, కనకమ్మ 102వ బూత్ అధ్యక్షులు భాస్కర్, 103వ బూత్ అధ్యక్షులు సిద్ధులు, 104వ బూత్ అధ్యక్షులు నవీన్, కార్నర్ మీటింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా కో.ఆర్డినేటర్ ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి



అశోక్‌గౌడ్, బిజెపి భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు బోల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, మండల, జిల్లా, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఇంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిరవహజంచారు. బిజెపి జెండా ఆవిషకరణ జిల్లా అధ్యక్షులు గావించారు.

# శ్రీ స్వామి అమ్మవార్లకు భారీగా ఆభరణాల బహుమతి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా జడ్చర్లకు చెందిన సుందరమ్మ కుటుంబం వారు సుమారు రూ.20లక్షలు విలువగల బంగారు అభరణములు మంగళవారం విరాళముగా ఆయలంలో ఈవో గీతకు అందజేసారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేసి దాత కుటుంబ సభ్యులకు అష్టోత్తర పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు.


# రాజీవ్ స్వగృహ నాలుగవ విడత వేలం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో గల రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్‌లో మిగిలిన ఓపెన్ ప్లాట్లు మరియు పాక్షిక నిర్మాణ గృహాలకు మార్చి 16,17,18 తేదీలలో భౌతిక వేలం నిర్వహించనున్నట్లు దినికి సంబంధించి ప్రీ బిడ్ సమావేశాలను ఫిబ్రవరి 28 మరియు మార్చి 10 వతేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.మంగళవారం పెద్ద సంఖ్యలో రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్‌షిప్ ను ఔత్సాహికులు సందర్శించారు.మొత్తం టౌన్ షిప్‌లో 3 విడతలలో నిర్వహించిన వేలం పాటల అనంతరం మిగిలిని 133 ఓపెన్ ప్లాట్లు మరిము 252 పాక్షిక నిర్మాణ గృహాలను ఔత్సాహిక బిడ్డర్లు సందర్శించవచ్చని ఆయన అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అరుదైన అవకాశం అని, ఎటువంటి చిక్కులు లేని ప్లాట్లను స్వంతం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం టౌన్‌షిప్ లో మౌలిక వసతులు, అంతర్గత రోడ్డు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఓపెన్ ప్లాట్లకు గజానికి 6 వేల రూపాయలు, పాక్షిక నిర్మాణం అయిన గృహాలకు 10 వేల 500 రూపాయల అప్‌సెట్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు.వేలం పాటకు సంబంధించి మరిన్ని వివరాలకు ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ షఫీ ని చరవాణి సంఖ్య 9154339209లో సంప్రదించాలని తెలిపారు.

# ఎస్ఎస్సీ ప్రైవేట్ తరగతులను పరిశీలించిన అబ్జర్వర్

**ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సీ విద్యార్థులకు ప్రైవేట్ తరగతుల నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర మానిటరింగ్ టీం అబ్జర్వర్ మంగారెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఇస్తాళాలాపురం, ఏనుబాముల మోడల్ స్కూల్ పాఠశాల్లో ఎస్ఎస్సీ విద్యార్థుల ప్రైవేట్ తరగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ డి. జనార్దన్, ఎంఈఓ ధారసింగ్, కె. శ్రీదేవి, బాగ్యలక్ష్మీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# భోగ్ బండార్ కార్యక్రమం కరపత్రం విడుదల

**పెద్దవూర, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**



హాలియాలో తెలంగాణ ప్రభుత్వం కెటాయించిన బంజారా భవనం స్థలం, భోగ్ బండార్ కార్యక్రమం కరపత్రంను మండల కేంద్రంలో పెద్దవూర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఏఐబిఎస్ఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యాక్షులు జటావత్ రవినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జరిగే సేవలాల్ జయంతి కార్యక్రమంకు పెద్దవూర మండలం నుండి భారీ ఎత్తున గిరిజనులు, గిరిజన మేధావులు, గిరిజన సర్పంచ్‌లు, గిరిజన విద్యార్థులు తరలివచ్చి సేవాలాల్ 284జయంతి జయప్రదం చేయాలని కోరారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల ఏఐబిఎస్ఎస్ మండలాధ్యక్షులు ముడావత్ శివాజీనాయక్, ఏఐబిఎస్ఎస్ నల్లగొండ జిల్లా సహాయ కార్యదరి ్శ ముడావత్ బాలాజీనాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ శంకర్‌నాయక్, సర్పంచ్ బాలవర్తి రాజు, నరేష్‌నాయక్, మహిళ నాయకురాలు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తులసీనాయక్, గిరిజన సంఘం నాయకులు రమావత్ సర్ధార్‌నాయక్, నరేష్‌నాయక్, ఇతర గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్త భాష దినోత్సవ వేడుకలు

**వలిగొండ ప్రభాతవార్త:**

మత్త బాష(తెలుగు బాష) దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక గాయత్రి ఆంగ్ల మాద్యమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జోసఫ్ మాట్లాడుతూ.. బాషా ఉద్యమానికి అధ్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు బాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. తెలుగు సాహిత్యాన్ని సరలీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యులకు తెలిసేందుకు కృషి చేసిన గణుడు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పడమటి మురళీదర్‌రెడ్డి, కొంతం బిక్షపతి, పాలకూర వెంకటేశం, బీమిడి కవిత, పంతులు ఆంజనేయులు, జక్క నవీన్, బాలరాజు, దయాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ఇంటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం: జనగాం ఉపేందర్‌రెడ్డి

**ఆలేరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామంలో గ్యాదపాక ఎల్లయ్య కుమార్తె పెళ్లి విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి సహకారంతో చీరు ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామశాఖ అద్యక్షులు జనగాం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, గణేష్, బిక్షపతి, జియలాక్, ఆంజనేయులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్



*చందంపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి,సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తోందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలం పోలెపల్లి గేట్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులకే కాదు అందరికి ఆరాధ్యదైవం అని, ఆయన జయంతి ఉత్సవాలు తెలంగాణలో అధికారికంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వ గొప్పదనమని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్‌కు అనేక గుడులు ఉన్నాయని అన్నారు. సిఎం కెసిఆర్ గిరిజనులకు గురుకులాలు ఏర్పాటు చేశారని, అందరికంటే గొప్పగా ఆదర్శవంతం పాలిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అన్ని కులాలు,మతాలను గౌరవిస్తూ వారి సాంప్రదాయాలను, ఆచారాలను కాపాడుతున్నారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ లంబాడా జాతిలో పూజలు చేసే విధానాన్ని అమలులోకి తేవడంతో పాటు గిరిజనుల జాతిని జాగృతం చేసిన మహనీయుడు అని, ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. గిరిజనుల సంక్షేమంకోసం కెసిఆర్ సర్కార్ పాటుపడుతుందని, గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మొట్టమొదటగా నిర్వహిస్తున్న తొలి తెలంగాణ రాష్ట్రం అని,ఆయన జయంతి వేడుకలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి గిరిజనులపై ఉన్న ప్రేమానురాగాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి రమావత్ పవిత్ర, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మత్యాల సర్వయ్య, బంజారా సంఘం అధ్యక్షుడు కేతావత్ లక్ష్మణ్ నాయక్, రమావత్ మోహన్ కృష్ణ, కేతవత్ శంకర్ నాయక్, నాగేశ్వర్‌రావు నాయక్, రమేష్, నగిళ్ల మహేష్, రవి,బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పెక్టర్ ఎల్లంల మన్మోహన్‌కి ఘనసన్మానం

*అర్వపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



మధ్యప్రదేశ్ రాజధాని బోపాల్‌లో జరిగిన 66 ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లా పరీక్షోలో తెలంగాణ తరపున గోల్డ్ మెడల్ సాధించిన జాజిరెడ్డిగూడెం వాసి ఎల్బీనగర్ సీఐ మన్మోహన్‌ని హైదరాబాద్‌లోని డిజీపీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజని కుమార్ ఘనంగా సన్మానించారు. గోల్డ్ మెడల్ సాధించినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మూడు లక్షల నగదు రివార్డు, మూడు అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు పొందనున్నారు. ఈ కార్యక్రమంలో సీఐడీ అదనపు డీజీపీ మహేష్ భగవత్, అదనపు డీజీపీ శ్రీమతి అభిలాస్ బిస్త్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

## .కళ్యాణలక్ష్మి పేదలకు వరం

## సంక్షేమ పథకాల పితామహుడు కెసిఆర్



*కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:*
మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలానికి చెందిన 27మందికి 27లక్షల కళ్యాణలక్ష్మి చెక్కులను,చీరలను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదలకు వరంఅని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాల పితామహుడని కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా అని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ముఖ్య లక్ష్మమని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాలలో వెలుగులు నింపారని, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు అమలులోకి వచ్చిన తరువాత బాల్యవివాహాలు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. ఈ కార్యకమ్రంలో సర్పంచులు ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జెడ్‌పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావ్ ద్రసు నాయక్, నేనావత్ భద్రు, రమావత్ రాములు, రమావత్ శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ శివ, తహసీల్దార్ , తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శివలింగమును దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ జెన్‌కో

*మేళ్ళచెరువు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శిరస్సు న గంగతో విరాజిల్లుతున్న స్వయంభు శివలింగమును తెలంగాణ రాష్ట్ర జెన్‌కో సిఎండి ప్రభాకరరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు, ఆయన వెంట ఉన ్న హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి ఇరువురికి ఆలయ మర్యాదలతో పూర ్ణకుంభ స్వాగతం పలికారు. వేదపండితులు పవిత్ర శివలింగ విశిష ్టతనువివరించారు. పంచామృత అభిషేకములు నిర్వహించి జెన్‌కో సిఎండిని





ఆశీర్వదించి సత్కరించారు. తదుపరి శతచండీ విశ్వశాంతి మహాయాగంలో పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరించారు. తదుపరి ఎద్దుల పందెములను,రైతుసంబరాలను తిలకించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ఎమె ్మల్యేతోపాటు సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్‌వర్రా వెంకటరెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, సైదిరెడ్డి, వంశీకృష్ణతోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు,ధర్మకర్తలు, జాతర కమిటిల సభ్యులు పాల్గొన్నారు.

